PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 134 | 29 శనివారం ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# తమిళనాడు అసెంబ్లీలో అరుదైన దృశ్యం.. మంత్రుల సీట్లలోకి సీఎం విజయ్!



- అసెంబ్లీలో దీర్ఘకాల సంప్రదాయాన్ని పక్కనపెట్టిన సీఎం విజయ్
- తన కుర్చీ నుంచి లేచి మంత్రుల మధ్య కూర్చుని ఆశ్చర్యపరిచిన వైనం
- ఒక ముఖ్యమంత్రి ఇలా చేయడం ఇదే తొలిసారి అని చెబుతున్న సభా వర్గాలు
- సభలో అధికారులు ఉండాలని డిమాండ్ చేసిన ప్రతిపక్ష నేత ఉదయనిధి
- ఉదయనిధి వాదనతో ఏకీభవించి హామీ ఇచ్చిన స్పీకర్ ప్రభాకర్

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ రాష్ట్ర అసెంబ్లీలో ఓ కొత్త సంప్రదాయానికి తెరలేపారు. శాసనసభలో దశాబ్దాలుగా కొనసాగుతున్న పద్ధతికి భిన్నంగా, తన కోసం కేటాయించిన ప్రత్యేక కుర్చీని వీడి, మంత్రుల కోసం ఉన్న వరుసలో వారి పక్కనే కూర్చుని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ ఘటన సభలో ఆసక్తికర చర్చకు దారితీసింది. ...మిగతా 2 లో...



## ప్రజల నుంచి వాట్సాప్ ద్వారా దరఖాస్తులు వచ్చినా పరిష్కరించాలి: అధికారులకు మంత్రి జూపల్లి ఆదేశం

- ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరిగే పరిస్థితి ఉండకూడదన్న జూపల్లి
- ప్రజల దరఖాస్తులకు వారం రోజుల్లోగా పరిష్కారం చూపాలని ఆదేశం
- అధికారులు పాత పనితీరును మార్చుకోవాలని హెచ్చరిక

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరిగే పరిస్థితి ఉండ కూడదని...

...మిగతా 2 లో...

# నియోజకవర్గాల విజన్ ప్లాన్ అమలు
# పనితీరుకు ప్రామాణికం

- విజన్ ప్లాన్ పై ప్రజా ప్రతినిధులు నిరంతరం సమీక్షించాలి
- ప్రజల భాగస్వామ్యం తోనే మెరుగైన ఫలితాలు
- నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లపై ముఖ్యమంత్రి సమీక్ష



అమరావతి, ఆగస్టు 28 (ప్రజా సీమ )

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచేందుకు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పేదరిక నిర్మూలన, ప్రజా సమస్యల త్వరిత పరిష్కారం, సుపరిపాలనే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన స్వర్ణ నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్ అమలుపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. ...మిగతా 2 లో...



## అర్హులందరికీ ఇళ్లు కేటాయిస్తాం

- లక్రీడ్రా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్,ఆగస్ట్28(ప్రజా సీమ )

క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్లలో ప్లాట్లను లాటరీ ద్వారా లబ్ధిదారులకు కేటాయిస్తున్నారు.

...మిగతా 2 లో...

# చంద్రబాబుతో నాగబాబు భేటీ

అమరావతి, ఆగస్టు 28 (ప్రజా సీమ )

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు కలిశారు. నేడు ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న అనంతరం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును సతీసమేతంగా కలిశారు. ఈ సందర్భంగా నాగబాబును సత్కరించి సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.



# 2047 నాటికి 50 శాతం పచ్చదనమే లక్ష్యం

- -పర్యావరణ పరిరక్షణలో ప్రజలనూ భాగస్వాములను చేస్తాం
- -మొక్కలు నాటడమే కాదు.. వాటి మనుగడకూ ప్రత్యేక దృష్టి
- -అన్ని శాఖలనీ సమన్వయం చేసుకొని లక్ష్యాలను సాధిస్తాం
- -ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ నాగబాబు




మంగళగిరి, ఆగస్టు 28 (ప్రజా సీమ )

ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా నాగబాబు బాధ్యతలు స్వీకరణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తు తం ఉన్న అటవీ, వృక్ష సంపదను విస్తరించి 2047 నాటికి మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచ డమే లక్ష్యంగా బాధ్యతలు నిర్వర్తిస్తానని తెలిపారు. ...మిగతా 2 లో...



## ఎవరి జాగీరు అని మీ ఫొటోలు వేసుకుంటున్నారు? : కాంగ్రెస్ నేతలపై ఈటల ఫైర్

- కేసీఆర్ పాలనకు, రేవంత్ పాలనకు తేడా లేదన్న ఈటల
- సన్న బియ్యం కేంద్రం ఇస్తున్నా మోదీ ఫొటో వేయడం లేదని మండిపాటు

తెలంగాణలో గత కేసీఆర్ ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత రేవంత్ రెడ్డి పాలనకు ఎలాంటి వ్యత్యాసం లేదని...

...మిగతా 2 లో...

# లెగసీ వేస్ట్ తొలగింపు

## ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్ ల ఏర్పాటు పనులపై మంత్రి నారాయణ సమీక్ష

అమరావతి, ఆగస్టు 28 (ప్రజా సీమ )

లెగసీ వేస్ట్ తొలగింపు,ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్‌ల ఏర్పాటు పనులపై మంత్రి నారాయణ సెక్రటేరియట్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ సునీల్ కుమార్ రెడ్యార్రు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లా డుతూ... గత ప్రభుత్వం వదిలి వెళ్లిన 150 లక్షల టన్నుల లెగసీ వేస్ట్ ను పూర్తిగా తొల గిస్తున్నాం అన్నారు.



# మూడు దశాబ్దాల వెలుగొండ కల సాకారం

- అర్హులైన ప్రతి నిర్వాసితుడికీ పరిహారం
- రికార్డుల్లో లోపాలున్నా ఆందోళన అవసరం లేదు

అమరావతి, ఆగస్టు 28 (ప్రజా సీమ )

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కరువు, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించాలనే మూడు దశాబ్దాల వెలుగొండ కలను సాకారం ని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

...మిగతా 2 లో...



ప్రజాసీమ

# మూడు దశాబ్దాల వెలుగొండ కల సాకారం

మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్టు నిర్మాణం కోసం విలువైన భూములు, ఆస్తులు, స్వగ్రామాలను త్యాగం చేసిన నిర్వాసితుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. 1996లో ముఖ్యమంత్రి చంద్రబాబు వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఎట్టి పరిస్థితుల్లోనూ 2026 ఆగస్టు నాటికి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలనే లక్ష్యాన్ని ముఖ్యమంత్రి నిర్దేశించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో వెలుగొండ ప్రాజెక్టు పనుల కోసం సుమారు రూ.2,250 కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి, రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తూ ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేసిందని మంత్రి తెలిపారు.ప్రభుత్వం బాధ్యతలు చేపట్టే సమయానికి వెలుగొండ హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించిన వింగ్స్, వాల్స్ పనులు పూర్తికాని పరిస్థితి ఉండేదని చెప్పారు. 2025 మేలో పనులు ప్రారంభించి, 2026 మే నాటికి హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించిన వింగ్స్, వాల్స్ పనులను పూర్తి చేసినట్లు వివరించారు. టన్నెల్-1 కు సంబంధించి సుమారు 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తొలగింపు పనులు, టన్నెల్-2కు సంబంధించి సుమారు 4,990 మీటర్ల బెంచింగ్ పనులు, 6,990 మీటర్ల లైనింగ్ పనులు పూర్తి చేసినట్లు మంత్రి వెల్లడించారు. వెలుగొండ ప్రాజెక్టులో కీలకమైన 11,000 క్యూసెక్కుల సామర్థ్యం కలిగిన ఫీడర్ కెనాల్ పనులకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చిందని మంత్రి తెలిపారు. ఈ పనులకు సుమారు రూ.5,460 కోట్ల నిధులు మంజూరు చేసి, టెండర్లు పిలిచి పనులను వేగవంతం చేసినట్లు చెప్పారు.ఫీడర్ కెనాల్‌లో భాగంగా 5.3 కిలోమీటర్ల పీసీ వాల్ నిర్మాణం, 11 కిలోమీటర్ల లైనింగ్ పనులు పూర్తి చేసినట్లు మంత్రి వివరించారు. ప్రాజెక్టు డిజైన్‌లోని కీలక పనులను దశలవారీగా పూర్తి చేస్తూ వెలుగొండ ప్రాజెక్టును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం ఎంత ముఖ్యమో, ప్రాజెక్టు కోసం త్యాగాలు చేసిన నిర్వాసితుల సంక్షేమం కూడా ప్రభుత్వానికి అంతే ముఖ్యమని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు సుమారు రూ.900 కోట్లు చెల్లించాల్సి ఉండగా, గత ఐదేళ్లలో వారికి ఎలాంటి చెల్లింపులు జరగలేదని మంత్రి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కేవలం 40 రోజుల్లో మూడు విడతల్లో సుమారు రూ.768 కోట్లను నిర్వాసితులకు చెల్లించినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోని 11 ముంపు గ్రామాలకు 11 కమిటీలను ఏర్పాటు చేసి, జిల్లా స్థాయి అధికారులు, జలవనరుల శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో నిర్వాసితుల గ్రీవెన్స్‌లను పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూములు, ఆస్తులను త్యాగం చేసిన ప్రతి ఒక్క నిర్వాసితుడికి న్యాయం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.సామాజిక, ఆర్థిక సర్వేలో పేరు లేకపోయినా, గెజిట్‌లో నమోదు కాకపోయినా, కొత్త ఇల్లు ఉన్నా లేకపోయినా, పేర్లలో తేడాలు ఉన్నా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. రికార్డుల్లో ఉన్న లోపాలను మాత్రమే ప్రాతిపదికగా తీసుకోకుండా, వాస్తవ పరిస్థితులను పరిశీలించి అర్హత ఉన్న ప్రతి నిర్వాసితుడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో పరిహారం అందకుండా మిగిలిపోయిన వారితో పాటు, నిబంధనల ప్రకారం అర్హత సాధించలేదని నమోదైనప్పటికీ వాస్తవంగా అర్హులైన నిర్వాసితులను కూడా గుర్తించి వారికి పరిహారం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. అర్హులైన ప్రతి నిర్వాసితుడికి పరిహారం అందించే క్రమంలో ప్రభుత్వంపై అదనంగా సుమారు రూ.169 కోట్ల ఆర్థిక భారం పడుతున్నప్పటికీ, ఆ భారాన్ని లెక్కచేయకుండా ప్రతి నిర్వాసితుడికి న్యాయం చేయాలనే మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నారని మంత్రి వెల్లడించారు.ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా రైతులు, ప్రజలకు ప్రయోజనం కల్పించడం ఎంత ముఖ్యమో, ఆ ప్రాజెక్టుల కోసం తమ భూములు, ఆస్తులు, స్వగ్రామాలను త్యాగం చేసిన నిర్వాసితుల జీవితాల్లో వెలుగు నింపడం కూడా అంతే ముఖ్యమని ప్రభుత్వం భావిస్తోందన్నారు. వెలుగొండ జలాలతో రైతులు, ప్రజలు, ఫ్లోరైడ్, కరువు ప్రభావిత ప్రాంతాల ప్రజల కళ్లల్లో కనిపించే ఆనందమే నిర్వాసితుల కళ్లల్లో కూడా కనిపించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రకాశం ఉమ్మడి జిల్లాకు సాగు, తాగునీటి భద్రత కల్పించడంతో పాటు, ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన ప్రతి నిర్వాసిత కుటుంబానికి సంపూర్ణ న్యాయం చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు

# మంథని లో ఘనంగా నూతన యజ్ఞోపవిత్రధారణ కార్యక్రమాలు

-ఘనంగా నిర్వహించిన వేద పండితులు అవధానుల పురుషోత్తం, కిషోర్ శర్మ

(ప్రజా సీమ )

మంథని పట్టణంలోని అన్ని వీధులలోని పలు దేవాలయాల్లో శుక్రవారం నూతన యజ్ఞోపవిత్రధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తమ్మి చెరువుకట్ట వీధిలో గల శ్రీ హనుమాన్ దేవాలయంలో వేద పండితులు అవధానుల పురుషోత్తం శర్మ, కిషోర్ శర్మ లు హోమగుండం ఏర్పాటుచేసి వేదమంత్రాలతో బ్రాహ్మణులచే నూతన యజ్ఞోపవీతము వేయించారు. ఉపవీతాలు యజ్ఞోపవీతాలు దారం పోగులచే మూడు వరసలుగా చేసి బ్రహ్మముడితో చేయబడినది (జంధ్యము) యజ్ఞోపవీతం. హిందువులు దారపు పోగులనే ధర్మం కోసం అన్ని కార్యక్రమాల్లోనూ ఉపయోగిస్తారు. స్త్రీలు వ్రత తోరణాలు, మంగళసూత్రం మొదలగు వాటికి దారపు పోగులను ఉపయోగించడం ఉదాత్త భాగంగా పరిగణిస్తారు. ఈ కార్యక్రమంలో రంగి రాజన్న, మహావాది పురుషోత్తం, మహావాది విజయ్ కుమార్, మహావాది అశోక్, శ్రీరంభట్ల అంబరీష్, శ్రీరంభట్ల నరహరి, నల్లగొండ శ్రీనివాస్, సువర్ణ మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గాల విజన్ ప్లాన్ అమలు పనితీరుకు ప్రామాణికం

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీలు, ఎమ్మెల్యేలు, యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్టనర్స్ తో సీఎం మాట్లాడారు. నియోజక వర్గాల వారీగా విజన్ ప్లాన్ రూపొందించుకుని పని చేయడం దేశంలోనే ప్రధమంగా ఏపీలోనే అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. దీనికి జాతీయ స్థాయిలో మంచి పేరు వచ్చిందని చెప్పారు. ఈ క్రమంలో నియోజకవర్గాల విజన్ ను సమర్ధవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వినూత్నంగా ఆలోచించాలి... మెరుగైన సేవలు అందించాలిప్రస్తుత పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్య, వైద్యం భారంగా మారుతున్నాయని, ఈ ఇబ్బందుల నుంచి వారిని గట్టెక్కించేందుకే సంజీవని, తల్లికి వందనం వంటి వినూత్న పథకాలను తెచ్చామని సీఎం వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, నైపుణ్యాలు పెంచడం వల్ల అదనంగా లక్ష మంది విద్యార్థులు చేరారని, ఇది వారి కుటుంబాలపై విద్యా భారాన్ని తగ్గించిందని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే అధికారులు, ప్రజా ప్రతినిధులు సాంప్రదాయ ధోరణి వీడి వినూత్నంగా ఆలోచించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా విజన్ ప్లాన్‌ను వర్తింపజేస్తూ సమస్యలకు తగిన పరిష్కారాలు చూపాలని కోరారు. పరిపాలనలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం అత్యంత కీలకమని, అన్ని స్థాయిల్లో పొలిటికల్ గవర్నెన్స్ సమర్థవంతంగా అమలు కావాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక, ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ఏపీఎస్ డీపీఎస్ ఈడీ వీఆర్ అలపర్తి సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# 2047 నాటికి 50 శాతం పచ్చదనమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

పర్యావరణ పరిరక్షణను కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజలందరూ భాగస్వామ్యమయ్యే మహోద్యమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. “ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో గౌరవంగా, బాధ్యతగా భావిస్తున్నాను. తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు. ఏపీ గ్రీన్ సొసైటీ నిర్దేశించుకున్న లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేందుకు పూర్తి చిత్తశుద్ధితో కృషి చేస్తాను. రాష్ట్రంలో పచ్చదనం పెంపు, అటవీ విస్తీర్ణం అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాల సాధనకు ఏపీ గ్రీన్ ద్వారా కృషి చేస్తాను. పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యం ప్రస్తుతం రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం 22.96 శాతంగా ఉంది. రాబోయే 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ, వృక్ష సంపదను కలిపి పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే మా ప్రధాన లక్ష్యం. ఇది కేవలం గణాంకాల కోసం పెట్టుకున్న లక్ష్యం కాదు. భావి తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన పర్యావరణం, మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. వాతావరణ మార్పులు ప్రపంచానికి సవాలుగా మారుతున్న ఈ సమయంలో పర్యావరణ పరిరక్షణ అనేది మనందరి బాధ్యత. అందుకే ఏపీ-గ్రీన్ కార్యక్రమాన్ని కేవలం అడవులకే పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి అనుకూలమైన ప్రాంతంలో పచ్చదనాన్ని పెంచేలా కార్యాచరణ చేపడుతున్నాము. వ్యవసాయ భూములు, గ్రామాలు, పట్టణ ప్రాంతాలు, ప్రధాన రహదారుల ఇరువైపులా, కాలువ గట్లు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ప్రాంగణాలు, పరిశ్రమల పరిసరాలు, అనుకూలమైన బంజరు భూములు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తాం. పెద్ద ఎత్తున మొక్కల పెంపకం, తోటల అభివృద్ధిని ప్రోత్సహిస్తాం. ఈ బృహత్తర లక్ష్యం విజయం కావాలంటే ఒక్క శాఖతో సాధ్యమయ్యేది కాదు. వ్యవసాయం, ఉద్యానవనం, పంచాయతీరాజ్, విద్య, పరిశ్రమలు, రెవెన్యూ, జలవనరులు, రవాణా, అటవీ శాఖలతోపాటు అన్ని సంబంధిత ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతాం. ఏపీ గ్రీన్ కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా మాత్రమే ఉండకూడదు. రైతులు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత సంస్థలు, విద్యార్థులు, యువత, పారిశ్రామికవేత్తలు, ప్రతి పౌరుడిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలనుకుంటున్నాం. ఏపీ-గ్రీన్‌ను ఒక ప్రభుత్వ పథకంగా కాకుండా, ప్రజలందరూ భాగస్వామ్యమయ్యే గొప్ప ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. మొక్కలు నాటడం మాత్రమే మా లక్ష్యం కాదు. నాటిన మొక్కలను బతికించడం, వాటిని సంరక్షించడం, అవి ఆరోగ్యంగా ఎదిగేలా చూడటమే అసలైన బాధ్యత. నాటిన ప్రతి మొక్క మనుగడపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. వాటి సంరక్షణ, నిర్వహణ కోసం ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తాం” అన్నారు.

# లెగసీ వేస్ట్ తొలగింపు

మొదటిపేజీ తరువాయి

భూమిపైన ఉన్న వేస్ట్ ను ఇప్పటికే పూర్తిగా తొలగించామని, భూమి లోపల ఉన్న చెత్తను కూడా అక్టోబర్ 2 వ తేదీ నాటికి పూర్తిగా తొలగిస్తామని అన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 6 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ల ద్వారా ఏ రోజు చెత్త అదే రోజు పూర్తిగా విద్యుత్ గా మారుస్తాం అన్న మంత్రి ఈలోగా ఉత్పత్తి అయ్యే ఘన వ్యర్థాల నిర్వహణ కోసం ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్ లు నెలకొల్పుతున్నట్లు చెప్పారు. ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్ ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. అక్టోబర్ 2 నుంచి మొత్తం చెత్త అంతా ప్లాంట్ లకు తరలించాలన్న నారాయణ డంపింగ్ యార్డ్ రహిత మున్సిపాలిటీలుగా ఏపీని మారుస్తాం అన్నారు.

# తమిళనాడు అసెంబ్లీలో అరుదైన దృశ్యం..

## మంత్రుల సీట్లలోకి సీఎం విజయ్!

మొదటిపేజీ తరువాయి

సాధారణంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రికి స్పీకర్ కుర్చీకి దగ్గరగా, ప్రత్యేకమైన, విశాలమైన కుర్చీని కేటాయిస్తారు. మంత్రులు వారి సీనియారిటీ ప్రకారం సీఎం పక్కన మొదటి వరుసలో కూర్చుంటారు. వారికి ఎదురుగా ప్రతిపక్ష నేత, ఇతర శాసనసభాపక్ష నేతలు ఆసీనులవుతారు. ఇది ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం.అయితే, నిన్న మధ్యాహ్నం జరిగిన సమావేశంలో సీఎం విజయ్ అనూహ్యంగా తన కుర్చీ నుంచి లేచి, సభా నాయకుడైన మంత్రి కేఏ సెంగొట్టయాన్, మరో మంత్రి ఆదవ్ అర్జున మధ్యలో కూర్చున్నారు. సాధారణంగా మంత్రులు, ఎమ్మెల్యేలు కొద్దిసేపు తమ సహచరులతో మాట్లాడేందుకు స్థానాలు మారడం సహజమే. కానీ, ఒక ముఖ్యమంత్రి తన అధికారిక కుర్చీని వీడి మంత్రుల సీట్లో కూర్చోవడం ఇదే మొదటిసారని, గతంలో ఏ ముఖ్యమంత్రీ ఇలా చేయలేదని సభా వర్గాలు చెబుతున్నాయి.అధికారుల హాజరుపై ప్రతిపక్ష నేత డిమాండ్ ఇదిలా ఉంటే.. అంతకుముందు సభలో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమైన అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల కార్యదర్శులు సభలో తప్పనిసరిగా ఉండేలా చూడాలని ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ స్పీకర్‌ను కోరారు. “గత డీఎంకే ప్రభుత్వ హయాంలో కరూర్ ఘటనపై చర్చ జరిగినప్పుడు అప్పటి సీఎం (ఎంకే స్టాలిన్), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర అధికారులు సభలోనే ఉన్నారు. కానీ ఇప్పుడు సీఎం, కార్యదర్శులు ఎవరూ సభలో లేరు” అని ఆయన ప్రస్తావించారు. దీనిపై మంత్రి ఆదవ్ అర్జున స్పందిస్తూ, కార్యదర్శులు పక్కనే ఉన్న ‘వార్ రూమ్’ నుంచి సభ్యుల ప్రసంగాలను నోట్ చేసుకుంటున్నారని తెలిపారు. అయితే, ఉదయనిధి వాదనతో స్పీకర్ జేసీడీ ప్రభాకర్ ఏకీభవించారు. ఇకపై కీలక చర్చల సమయంలో సీనియర్ అధికారులు సభలో ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా, సీఎం విజయ్ ఉదయం కొన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని, ఆ తర్వాతే అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారని తెలిసింది.

# ప్రజల నుంచి వాట్సాప్ ద్వారా దరఖాస్తులు వచ్చినా పరిష్కరించాలి: అధికారులకు మంత్రి జూపల్లి ఆదేశం

మొదటిపేజీ తరువాయి

వాట్సాప్ లేదా ఈమెయిల్ ద్వారా దరఖాస్తు పంపినా అధికారులు తక్షణమే స్పందించాలని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. పానగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రజా సమస్యల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండున్నర ఏళ్లుగా ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారంపై అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజలు తమ రోజువారీ పనుల్లో బిజీగా ఉంటారని, అందుకే పేరు, చిరునామా, ఫోన్ నంబర్‌తో కూడిన రాతపూర్వక ఫిర్యాదును వాట్సాప్ లేదా ఈమెయిల్ ద్వారా సంబంధిత అధికారులకు పంపవచ్చని వెల్లడించారు. అధికారులు ఆ దరఖాస్తులను ప్రింట్ తీసుకుని వెంటనే పరిశీలించాలని ఆదేశించారు. ప్రజలు ఇచ్చే దరఖాస్తులకు గరిష్ఠంగా వారం రోజుల్లో పరిష్కారం చూపాలని, ముఖ్యంగా విద్యార్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను రెండు మూడ్రోజుల్లోనే జారీ చేయాలని స్పష్టమైన గడువు విధించారు.అధికారులు తమ పాత పనితీరును మార్చుకోవాలని, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని జూపల్లి సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# ఎవరి జాగీరు అని మీ ఫొటోలు వేసుకుంటున్నారు?: కాంగ్రెస్ నేతలపై ఈటల ఫైర్

మొదటిపేజీ తరువాయి

ఈ పాలనతో రాష్ట్ర ప్రజలు పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డామని భావిస్తున్నారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఐదు కిలోల సన్న బియ్యం ఉచితంగా ఇస్తున్నప్పటికీ ప్రధాని మోదీ ఫొటోను ఎక్కడా వేయడం లేదని... కానీ కాంగ్రెస్ నేతలు ఎవరి జాగీరని వారి ఫొటోలు వేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లి దేశంలో మత కల్లోలాలు జరుగుతున్నాయని ప్రచారం చేస్తున్నారని విమర్శించిన ఈటల, గతంలో కాంగ్రెస్ హయాంలోనే లుంబిని పార్క్, గోకుల్ చాట్‌లలో బాంబు పేలుళ్లు జరిగాయని గుర్తు చేశారు. ఢిల్లీ వెళ్లినప్పుడు మోదీ ఆశీర్వాదం కావాలని కోరే సీఎం రేవంత్... ఇక్కడకు వచ్చాక మాత్రం విమర్శలు చేయడం ఆయన ద్వంద్వ విధానానికి నిదర్శనమన్నారు. కేంద్రం ఇచ్చే నిధుల వల్లే రాష్ట్రంలో రహదారులు, రైల్వేలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు వేసి, కాంగ్రెస్ నాయకులకు కేటాయించుకుంటున్నారని ఈటల మండిపడ్డారు. ‘ఇది మీ తాత జాగీరు కాదు’ అంటూ ఈటల మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలు, మెట్రో ఫేజ్-1, ఫేజ్-2లకు తగిన సహాయం అందిస్తోందని స్పష్టం చేశారు. మల్కాజ్‌గిరి, మేడ్చల్ పరిధిలోని పలు రైల్వే గేట్ల వద్ద ఆర్‌వోబీ, ఆర్‌యూబీ నిర్మాణాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ అంశంపై సీఎస్‌ను కలిసి చర్చించానన్నారు. మేడ్చల్, మల్కాజ్‌గిరి స్టేషన్ల అభివృద్ధికి అమృత్ పథకం కింద కేంద్రం రూ.22 కోట్లు ఇస్తోందని ఈటల వెల్లడించారు.

# అర్హులందరికీ ఇళ్లు కేటాయిస్తాం

మొదటిపేజీ తరువాయి

మొదటి దఫాలో 7,350 ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు అందించనున్న ప్రభుత్వం కుత్బుల్లాపూర్, కంటోన్మెంట్, రాజేంద్రనగర్, నాంపల్లి నియోజకవర్గాల్లో లక్కీ డ్రా నిర్వహించింది. శుక్రవారం నాంపల్లి నియోజకవర్గంలోని లక్కీడ్రాలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. అర్హులైన పేదలందరికీ నిష్పక్షపాతంగా ఇళ్లు ఇస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా రూ. వందల కోట్లు ధర పలికే భూముల్లోనూ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. మొదటివిడతలో కులం, మతం, పార్టీ చూడకుండా అర్హులందరికీ ఇళ్లు ఇచ్చామని, మరో 10 రోజుల్లో రెండో విడత జాబితా విడుదల చేస్తామన్నారు. 16 నియోజకవర్గాల్లో స్థలాలు సేకరించి టెండర్లు పూర్తిచేశామన్నారు. రెండు, మూడు రోజుల్లో టవర్ల నిర్మాణం ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ఇళ్ల రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయట్లేదన్నారు. పదేళ్ల తర్వాత ఇంటిని అమ్ముకునే హక్కు లబ్దిదారులకు ఉందన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత ఇంటిని తాకట్టు పెట్టుకునేందుకు అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు.

ప్రజాసీమ

# పిఠాపురం నియోజకవర్గంలో వితంతు ఆడపడుచులకు పవన్ కళ్యాణ్ ' రక్షాబంధన్ కానుక:

## పిఠాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు:

### మహిళలతో రాఖీలు కట్టించుకున్న ఎస్వీఎస్ఎన్ వర్మ

### అక్కాచెల్లమ్మల ఆశీస్సులే కొండంత బలం - వర్మ

పిఠాపురం (ప్రజా సీమ )

పిఠాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ స్థానిక అక్కాచెల్లెమ్మలతో రాఖీలు కట్టించుకుని, వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ మహిళలు తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలు ఎంతో విలువైనవని, ప్రజలతో తనకున్న బంధం రాజకీయాలకు అతీతమని వర్మ పేర్కొన్నారు. అక్కాచెల్లెమ్మల ఆశీస్సులు తనకు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రోజు రాఖీ పౌర్ణమి సందర్భంగా మీరంతా ఇక్కడికి వచ్చి నా చేతికి రక్షాబంధనం కట్టడం నా పూర్వజన్మ సుకృతం. మీరందిస్తున్న ఈ ప్రేమాభిమానాలే నన్ను ముందుకు నడిపించే నా అసలైన బలం. రాజకీయ పదవులు రావచ్చు, పోవచ్చు.. కానీ పిఠాపురం ప్రజలతో నాకున్న అనుబంధం రాజకీయాలకు అతీతమైంది, ఎప్పటికీ విడిపోనిది. ఈ పవిత్రమైన రోజున మీ అందరికీ నా హృదయపూర్వక రాఖీ పండుగ శుభాకాంక్షలు. మీ ఆశీస్సులు, తోడ్పాటు నాకు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.





## 2389 మంది ఆడపడుచులకు చీరల పంపిణీ!

పిఠాపురం (ప్రజా సీమ )

రక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని పిఠాపురం నియోజకవర్గంలోని వితంతు ఆడపడుచులకు జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేకమైన కానుకను అందించారు. నియోజకవర్గ పరిధిలోని మహిళలందరినీ తన సొంత తోబుట్టువులుగా భావించే పవన్ కళ్యాణ్, పండుగ వేళ వారి మనసులో సంతోషాన్ని నింపేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో 45 సంవత్సరాల లోపు వయసు గల వితంతు మహిళలను గుర్తించి, వారికి శుక్రవారం పట్టు చీరలను పంపిణీ చేశారు. పిఠాపురం జనసేన పార్టీ 'ఫైవ్ మాన్ కమిటీ' సభ్యులు ఓదూరి కిషోర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు ఓదురి కిషోర్ మాట్లాడుతూ... పిఠాపురం నియోజకవర్గ ప్రజల పట్ల పవన్ కళ్యాణ్‌కు ఉన్న ప్రేమాభిమానాలను కొనియాడారు. "నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిని పవన్ కళ్యాణ్ తన సొంత కుటుంబ సభ్యుల్లా భావిస్తారు. ముఖ్యంగా పండుగ పూట ఏ ఒక్క ఆడపడుచూ దిగులుగా ఉండకూడదని, వారి ముఖాల్లో ఆనందం చూడాలనే పవిత్రమైన ఉద్దేశంతోనే ఈ రోజు పిఠాపురం పట్టణం పరిధిలో 488 మంది, పిఠాపురం రూరల్ మండలంలో 575 మంది, గొల్లప్రోలు మండలంలో 536 మంది, గొల్లప్రోలు మున్సిపాలిటీలో 198 మంది, యూత్ కొత్తపల్లి మండలంలో 642 మంది చొప్పున మొత్తం 2389 మంది ఆడపడుచులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాం" అని ఆయన వివరించారు. భవిష్యత్తులోనూ నియోజకవర్గంలోని మహిళల సంక్షేమం కోసం జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. తమకు ఒక అన్నగా, తమ్ముడిగా అండగా నిలుస్తూ, రాఖీ పండుగ వేళ అద్భుతమైన కానుకను పంపించిన పవన్ కళ్యాణ్‌కు



నియోజకవర్గ ఆడపడుచులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి జీవితాల్లో వెలుగులు నింపేందుకు శ్రమిస్తున్న ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్ చల్లగా ఉండాలని వారు దీవించారు. కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గానికి చెందిన ఒక మహిళ భావోద్వేగానికి లోనై, జనసేన కమిటీ సభ్యులు ఓదురి కిషోర్ కు రాఖీ కట్టి తన కృతజ్ఞతను చాటుకుంది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు, జనసైనికులు,వీర మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడి పుట్టినరోజు వేడుకలు

### - 50వ సారి రక్తదానం చేసిన అబూబక్కర్ సిద్ధిక్

### - సేవా కార్యక్రమాలు నిర్వహించిన సంస్థ సభ్యులు

మదనపల్లె (ప్రజా సీమ)




హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్ధిక్ పుట్టినరోజుని పురస్కరించుకొని మస్జిద్,గుడి,చర్చ్,దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఈద్గా ప్రాంగణంలో మొక్కలు నాటారు. తదనంతరం చైతన్య ఆశ్రమ చిన్నారులకు అన్నదానం చేశారు. ఆశ్రమంలోని చిన్నారులు రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పరిషత్ ఎదురుగా 50వ సారి రక్తదానం చేశారు. తనతోపాటు హెల్పింగ్ మైండ్స్ బృందం 25 మంది రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. అన్నార్తుల ఆకలి తీర్చడానికి ఫుడ్ బ్యాంకులో ఆహారం అందుబాటులో ఉంచి,కూరపర్తి ఆశ్రమ చిన్నారులకు స్నాక్స్ అందించి,ముదివేడు అటవీ ప్రాంతాల్లో ఉన్న మూగజీవాలకు మొక్క జొన్నలు ఆహారంగా వేసి,అడవుల అభివృద్ధి కొరకు సీడ్ బాల్స్ వేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు పవన్,వంశీ,నవీన్,అమీన్,కమల ఆనంద్,హనీఫ్,అర్షియా, అర్షద్,రాబియా తదితరులు పాల్గొన్నారు.



## అరుణాచలేశ్వర స్వామిని దర్శించుకున్న శ్రీరామ్ చినబాబు

### - భక్తిశ్రద్ధలతో గిరిప్రదక్షిణ పూర్తి

మదనపల్లె (ప్రజా సీమ) :

తమిళనాడులోని పవిత్ర పుణ్యక్షేత్రం తిరువణ్ణామలై అరుణాచలంలో పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం రాత్రి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. అనంతరం అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామివారి ఆశీస్సులు పొందారు. అరుణాచలేశ్వర స్వామి వారి కృపతో రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా మారాలని కోరుకున్నారు. అరుణాచలేశ్వర స్వామి దర్శనం ఎంతో గొప్ప సాగిందన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో శ్రీరామ్ చినబాబుతోపాటు టీడీపీ సీనియర్ నాయకులు యాలగిరి దొరస్వామి నాయుడు,కురవంక శంకర పాల్గొన్నారు.





## అన్నాచెల్లెలి అనురాగానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

### - చేనేత విభాగం నాయకులు ఓర్సు వీరభాస్కర్ వెల్లడి

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నాచెల్లెలి అనురాగానికి ప్రతీక రాఖీపౌర్ణమి అని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఓబిసి చేనేత విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి ఓర్సు వీర భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్న అన్నిరంగాల్లో ముందంజ వేస్తున్న సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ఆడపడుచులు తమ్మిశెట్టి రాజేశ్వరి,రాయచోటి సావిత్రి,తమ్మిశెట్టి నందిని.రేపన చిట్టి,రాపూరి రామంజులమ్మ,రాపూరి వెన్నెల,శిబ్యాల జయంతి తదితరులు రాఖీలు కట్టగా అక్షింతలు వేసి వారిని ఆశీర్వదించారు. ప్రపంచంలో అన్నాచెల్లెలి అనుబంధం ఎంతో గొప్పదని,రాఖీ వారికి రక్షణ కవచం లాంటిదన్నారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించి స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. చేనేత రంగంలో జీవిస్తున్న ఆడపడుచులకు తన సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు. తనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన అక్కచెల్లెమ్మలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.





## మలమానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుండాల బిక్షం ఏకగ్రీవంగా ఎన్నిక

### జాతీయ మాల మానాడు అధ్యక్షులు జి చెన్నయ్య

పజాసీమ:

మండల కేంద్రంలో నీ నరసింహుల పేట గ్రామానికి చెందిన మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుండాల బిక్షం. నియమించారు ఈ మేరకు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు ప్రకటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల మహానాడు నియమ నిబంధనల కు లోబడి మాలల హక్కుల సమస్యల కొరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దివంగత పివి రావు కాలేశ్వరం ప్రకాష్ ఆశయాలను ఆలోచనకు ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సంఘాన్ని మరింత బలోపేతరం చేసేందుకు కృషి చేయాలని వారు తెలిపారు మహబూబాబాద్ జిల్లాలో మాల సామాజిక ఐక్యంగా కుల సంఘం కోసం ముందుకు తీసుకెళ్లడంతో కృషి చేయాలని సంఘాన్ని అభివృద్ధికి హక్కుల సాధన కోసం సామాన్యంతో

పనిచేయాలని వారు అక్షించారు గుడాల బిక్షం మాట్లాడుతూ మాల కుల సంఘానికి ఎలాంటి లోటుపాటు రాకుండా ఆపదలో ఉన్న వాళ్లను పై నాయకులకు తెలియజేస్తానని తెలిపారు నాకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి దాసరి ప్రకాష్ గుర్రాల లింగయ్య జిల్లా ఇన్చార్జి ప్రశాంత్ కు కృతజ్ఞతలు తెలిపారు



## 20 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

### - ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య జీ.విజయ ప్రకాష్

వేంపల్లె ప్రజాసీమ:

ఆర్జీయూకేటి పరిధిలోని ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీకీ చెందిన 20 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఆగస్టు 26న నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రేవ్ లో వీరి ఎంపిక పట్ల డైరెక్టర్ ఆచార్య జీ.విజయ ప్రకాష్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. విధ్యార్థులకు పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్యాలను అందించడమే కాకుండా ప్రముఖ ఐటి సంస్థలను క్యాంపస్ కు ఆహ్వానించి మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి డా.రవికుమార్, అకాడమీక్ డీన్ రమేష్, ప్లేస్మెంట్ ఇంచార్జీ సత్యానంద రామ్, అధికారి సుందర్ తదితరులు పాల్గొన్నారు.



## అత్యంత వైభవంగా 108 బంగారు పుష్పాల పూజ

పజాసీమ:



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం పాత బండారులంక శ్రీ భువనేశ్వరి సమేత త్రయంభ కేస్వరస్వామి ఆలయంలో పవిత్ర శ్రావణ మాసం సందర్భంగా ఉదయం ఎనిమిది గంటలకు శ్రీ భువనేశ్వరి అమ్మ వారికి అష్ట ద్రవ్య అభిషేకములు కు కర్తలు గా జానసోమరాజు,నాగేశ్వరి దంపతులు పాల్గొనగా సద్గురు సత్యనారాయణ పురోహితంలో జరిగింది. సాయంత్రం నాలుగు గంటలకు సామూహిక కుంకుమ పూజలు జరిగినవి. అనంతరం ప్రసాద వితరణ జరిగినది ఈ కార్యక్రమంలో శ్రీ శైలం మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తి,చంద్రకళ దంపతులు అధిక సంఖ్యలో మహిళలు

# బాడుగ పేరుతో ఆటో ఎక్కి దోపిడీ .. ఇద్దరు కటకటాల్లో

**ఆటో డ్రైవర్‌పై దాడి చేసి ఆటో, నగదు, మొబైల్ దోచుకున్న నిందితుల అరెస్ట్**

**పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్ :**

ఆటో డ్రైవర్‌పై ఇనుప రాడ్డుతో దాడి చేసి ఆటో, నగదు, మొబైల్ ఫోన్ దోపిడీ చేసిన ఇద్దరు యువకులను పుల్లంపేట పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి దోపిడీకి గురైన ఆటో, మొబైల్ ఫోన్‌తో పాటు నేరానికి ఉపయోగించిన ఇనుప రాడ్డు, రింగ్ స్పానర్‌ను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం మేరకు.. అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన ఆటో డ్రైవర్ మేకల హనుమంతు వద్దకు ఇద్దరు వ్యక్తులు ప్రయాణికుల్లా వెళ్లి ఆటోను బాడుగకుమాట్లాడుకున్నారు. అనంతసముద్రం సమీపంలోని జనసంచారం లేని అరటితోట వద్ద ఆటోను ఆపించి, ఇనుప రాడ్డు, స్పానర్‌లతో హనుమంతుపై దాడి చేశారు. అనంతరం రూ.6 వేల నగదు, వివో మొబైల్ ఫోన్, ఆటోను దోచుకుని పరారయ్యారు.బాధితుడి ఫిర్యాదు మేరకు పుల్లంపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారంతో నిందితులు హస్తవరం ఈశ్వరయ్య, బాలిపోగు రెడ్డెయ్యలను పుల్లంపేట వద్ద అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరాన్ని అంగీకరించడంతో దోపిడీకి గురైన ఆటో, మొబైల్ ఫోన్, నేరానికి ఉపయోగించిన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును ఛేదించిన కోడూరు రూరల్ సీఐ డి. శ్రీనివాసులు, పుల్లంపేట ఎస్ఐ వి. చిన్న రెడ్డెప్పతో పాటు పోలీసు బృందాన్ని జిల్లా ఉన్నతాధికారులు అభినందించారు.ప్రజలకు పోలీసుల హెచ్చరికరాత్రి వేళల్లో జనసంచారం తక్కువగా ఉన్న ప్రాంతాలకు అపరిచిత ప్రయాణికులతో వెళ్లేటప్పుడు ఆటో, ట్యాక్సీ డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు.



# మానసిక సమస్యతో యువతి ఆత్మహత్య

**రాజంపేట (ప్రజా సీమ):**



రాజంపేట మండలం ఎర్రపల్లి ప్రాంతంలో సయ్యద్ ముస్కాన్ (20) అనే యువతి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం వెలుగుచూసింది. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు ముస్కాన్ 2020 సంవత్సరం నుంచి మానసిక అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో గురువారం రాత్రి ఇంట్లో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై రాజంపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అన్నా క్యాంటీన్‌లో భోజన వసతులపై సీఈవో ఆరా

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ**

గొల్లప్రోలు: పట్టణంలోని అన్నా క్యాంటీన్‌ను సీఈవో వంశీధర్ శుక్రవారం సందర్శించారు. క్యాంటీన్‌కు భోజనం చేసేందుకు వచ్చిన ప్రజలను ఆహారం, భోజన వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యత, అందుతున్న సౌకర్యాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.అనంతరం క్యాంటీన్ పరిసరాలను పరిశీలించిన సీఈవో వంశీధర్.. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీమతి దివిజ సంపతి, అన్నా క్యాంటీన్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గుండ్ర సుబ్బారావు, సభ్యుడు గోపి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు






# ఆడపడుచులకు అన్నగా పవన్ రాఖీ కానుకగా చీరలు

**-వితంతు మహిళలకు జనసేన తరపున చీరల పంపిణీ..**

**--ఫైవ్ మాన్ కమిటీ సభ్యుడు ఓడూరి కిషోర్ ఆధ్వర్యంలో కార్యక్రమం**





**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

పిఠాపురంరాఖీ పండుగ వేళ వితంతు ఆడపడుచులకు జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే కొణిదెల పవన్ కల్యాణ్ అండగా నిలిచారు. పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు పిఠాపురం నియోజకవర్గంలోని వితంతు మహిళలకు రాఖీ కానుకగా చీరలను పంపిణీ చేశారు.ఫైవ్ మాన్ కమిటీ సభ్యుడు ఓడూరి కిషోర్ ఆధ్వర్యంలో ఏ.కే. మల్లవరం, ఏపీ మల్లవరం, శ్రీరాంపురం, ఉప్పాడ, మాయపట్నం, జగయ్యచెరువు, ఎఫ్‌కే



పాలెం తదితర ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. వితంతు మహిళలకు చీరలు అందజేసి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఓడూరి కిషోర్ మాట్లాడుతూ.. రాఖీ పండుగను పురస్కరించుకుని ఆడపడుచులను సొంత సోదరీమణులుగా భావించి వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. వితంతు మహిళల పట్ల అన్నగా పవన్ కల్యాణ్ చూపిస్తున్న ఆప్యాయతకు ఈ రాఖీ కానుక నిదర్శనమని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు

## - వ్యవహారిక భాషా ఉద్యమం ఒక చారిత్రక విప్లవం

**వేంపల్లె నుంచి ప్రత్యేక కథనం:**

గిడుగు వెంకట రామమూర్తి 1863, ఆగస్టు 29వ తేదీ శ్రీకాకుళానికి ఉత్తరాన 20 మైళ్ళ దూరంలో ముఖలింగ క్షేత్రం దగ్గర ఉన్న"పర్వతాల పేట" అనే గ్రామంలో జన్మించారు. తండ్రి వీర్రాజు, తల్లి వెంకమ్మ. తెలుగు సాహిత్యంలో వాడే భాషను గ్రంథ రచనకు, చదువుకు అనుకూలంగా మార్చడానికి గిడుగు వెంకట రామమూర్తి చేసిన వ్యవహారిక భాషా ఉద్యమం ఒక చారిత్రక విప్లవం. కఠినమైన గ్రాంథిక భాష స్థానంలో ప్రజలు మాట్లాడే భాష ఉండాలని ఆయన అనేక ఉద్యమాలు చేశారు. మనం మాట్లాడానికి, రాసుకోవడానికి ఉపయోగించే వాడుక భాషని వ్యవహారిక భాష అంటారు. ఇది కఠినమైన నియమాలు ఉన్న ప్రాచీన గ్రాంధిక భాషకు భిన్నంగా సామాన్య ప్రజలు కూడా సులభంగా అర్థమయ్యేలా ఉంటుంది. ప్రజలందరికీ విద్యా సాహిత్యం అందాలని కోరుతూ 20 శతాబ్దంలో గిడుగు వెంకట రామమూర్తి వ్యవహారిక భాష ఉద్యమాన్ని నడిపించారు. గ్రంధాలు, పత్రికలు, చదువు అన్ని మాట్లాడే భాషల్లోనే ఉండాలని పోరాడారు. దీనివల్ల తెలుగు భాష అందరికీ చేరువుగా ఉంటుంది. ఇది పురాతన కాలం నుండి కవులు, పండితులు వ్రాసిన పుస్తకాలలో వాడిన భాష. సాధారణ ప్రజలు మాట్లాడే భాష కంటే ఇది కొద్దిగా కఠినంగా ఉంటుంది. ప్రజలు వ్యవహరించే భాష, పుస్తకాల భాష మధ్య తేడాలు ఉన్నాయి అనేది ముఖ్య సమస్య.చరిత్ర...గిడుగు రామ్మూర్తి పంతులు 1919 -20 ల మధ్య వ్యవహారిక భాషోద్యమ ప్రచారం కొరకు "తెలుగు" అనే మాసపత్రికను నడిపారు. వ్యవహారిక భాషను ప్రతిఘటించిన ఆంధ్రసాహిత్య పరిషత్ సభలో (1925 తణుకులో)నాలుగు గంటల పాటు ప్రసంగించి గ్రంధాలలోని ప్రయోగాన్ని ఎత్తిచూపి తన వాదానికి అనుకూలంగా సాహితి సమితిని తీర్మానింపజేశారు. గిడుగు సాహితీ సమితి, నవ్య సాహితీ పరిషత్ మొదలైన సంస్థలు కూడా గిడుగు వాదాన్ని బలపరిచాయి. స్కూలు, కాలేజీ, పుస్తకాలలో గ్రాంధిక భాష పోయింది. కొన్నింటిలో కందుకూరి వీరేశలింగం పంతులు ప్రతిపాదించిన సరళ గ్రాంథికం కూడా వచ్చింది, గిడుగు రామ్మూర్తి ఊరురా ఉపన్యాసాలు ఇస్తూ గ్రాంధికంలో ఏ రచయిత నిర్దిష్టంగా వ్రాయలేదని నిరూపించారు. 1919లో గిడుగు "తెలుగు"అనే మాసపత్రిక స్థాపించి తన శాస్త్రీయ వ్యాసాలతో, ఉపన్యాస పాఠాలతో అవిశ్రాంతంగా పోరాటం సాగించారు. కానీ ఆ పత్రిక ఏడాది మాత్రమే నడిచింది. 1919 ఫిబ్రవరి 28న రాజమహేంద్రవరంలో కందుకూరి వీరేశలింగం అధ్యక్షులుగా, గిడుగు రామ్మూర్తి కార్యదర్శిగా "వర్తమానాంధ్ర భాష ఆవర్తక సమాజం" స్థాపించారు. 1924లో కాకినాడలోని ఆంధ్ర సాహిత్య పరిషత్ అధికారికంగా వ్యవహారిక భాష నిషేధాన్ని ఎత్తి వేసింది. 1933లో గిడుగు రామ్మూర్తి "సప్తతి" మహోత్సవం ఆయన అభిమానులు, శిష్యులు రాజమహేంద్రవరంలో బ్రహ్మాండంగా నిర్వహించారు. తెలకచర్ల వెంకటరత్నం సంపాదకుడిగా ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన 46 పరిశోధక వ్యాసాలతో "మిస్సెల్లేని ఆఫ్ ఎస్సైస్" (వ్యాస సంగ్రామం) అనే గ్రంథాన్ని ఆయన సమర్పించారు. 1936లో నవ్య సాహిత్య పరిషత్ అనే సంస్థను ఆధునికులు స్థాపించి సృజనాత్మక రచనల్లో శిష్ట వ్యవహారాన్ని ప్రోత్సహించే "ప్రతిభ" అనే సాహిత్య పత్రికను ప్రచురించారు. 1937లో తాపీ ధర్మారావు సంపాదకులుగా" జనవాణి "అనే పత్రిక కేవలం ఆధునిక ప్రమాణ భాషలోనే వార్తలు, సంపాదకీయాలు, వ్రాయటం మొదలుపెట్టింది. వ్యవహారిక భాషా వాదుల అభిప్రాయాలు...వాడుకు భాష గ్రామ్య భాష కాదు, సజీవ భాష. వ్యవహారిక భాషకు లక్షణాలు, వ్యాకరణం లేవన్నారు. తెలుగు భాష మారుతుంది. కాబట్టి కొత్త వ్యాకరణాలు, సవరణలువెలువడ్డాయి. నన్నయ భాషకి, తిక్కన భాషకి, ప్రబంధ భాషకి , దక్షిణాంధ్ర యుగం నాటి భాషకు, చాలా భేదాలు ఉన్నాయి. వాడుక భాషలో కూడా ఉత్తమ సాహిత్యాన్ని సృష్టించవచ్చును. ఉదాహరణకు గురజాడ అప్పారావు రచించిన కన్యాశుల్కం. ప్రాచీన కావ్యాలను, వ్యాకరణాలను గౌరవిస్తూనే వాడుక భాషకి ప్రాచుర్యం కల్పించాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విజ్ఞానం పెంపొందించు కోవాలంటే పాఠ్య గ్రంథాలు వాడుక భాషలోనే ఉండాలి. వాడుక భాష ప్రజల భాష, గ్రాంథిక భాష, పండితుల భాష. 1910 సం" పూర్వం వ్యవహారానికి స్థూలంగా గ్రామ్యము అనే పేరు ఉండేది. ఆ కాలంలోనే వ్యవహారిక భాషా ఉద్యమానికి స్పష్టమైన ఆకృతి కలిగింది. దీనికి ఆంధ్రదేశంలో కర్త,కర్మ, క్రియగా గిడుగు రామ్మూర్తి పంతులు నిలిచారు. ప్రజల భాష ద్వారానే ప్రజలకు విద్య చేరువ అవుతుందని భావించిన గిడుగు రామ్మూర్తి పంతులు ఆంధ్రదేశంలో జరిగిన ఇతర సంస్కరణ ఉద్యమాల మాదిరిగానే సామాజిక ప్రయోజనం ఆశించి ఈ వ్యవహారిక భాషా ఉద్యమంకు నడుం కట్టి



నడిపించారు. ఈ ఉద్యమానికి గ్రాంథిక భాషా వాదులు ఆటంకాలు కలిగించిన తనదైన ఉపన్యాసాలు, రచనల ద్వారా తన వ్యవహారిక భాషా ఉద్యమాన్ని బలంగా సవివరంగా వ్యాప్తి చేశారు. గద్య చింతామణి 19వ శతాబ్దంలో తెలుగులో వచ్చిన రచన ఎలా ఉండేదో తెలియపరిచే ప్రామాణిక గ్రంథం. కడదాకా తాను ఎంచుకున్న లక్ష్యం కోసం కృషి చేసిన ఆయన 1940, జనవరి 22వ తేదిన మద్రాస్ లో అనారోగ్యంతో కన్నుమూశారు. అనంతరం ఆయన ఆశయం నెరవేరి ప్రజల భాష ద్వారా ఆయన కలకాలం జీవించే ఉంటారు. ప్రజలను మాతృభాషల్లో విద్యాభ్యాసం చేయించడమే మనం ఆయనకు అందించే అసలైన నివాళి.

డా. ఎల్ నాగలక్ష్మీ దేవి
(తెలుగు శాఖ అధ్యాపకులు)
కోటిరెడ్డి మహిళా కళాశాల, కడప.

# నారాయణ విద్యా సంస్థల్లో రక్షాబంధన్

**- కరస్పాండెంట్ కె.నారాయణ రెడ్డి**

**వేంపల్లె ప్రజాసీమ:**



స్థానిక నారాయణ విద్యా సంస్థల్లో రక్షా బంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కరస్పాండెంట్ కె.నారాయణ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం రక్షా బంధన్ ని పురస్కరించుకుని విధ్యార్థినీలు తమ సోదరులకు రాఖీలు కట్టి సోదరభావాన్ని, ప్రేమ ఆప్యాయత అనుబంధాన్ని చాటుకున్నారు. కుటుంబ బంధాలను గౌరవిస్తూ పరస్పరం ప్రేమాభిమానాలతో మెలగాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# వరి పంటలో కాషాయ రంగు ఆకులు వస్తే అప్రమత్తం

## పొటాష్ లోపంతోనే లక్షణాలు.-మురుగునీరు వెంటనే బయటకు తీయాలి





పిఠాపురం ఏడీఏ పి. స్వాతి సూచనలు

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

పిఠాపురం, ఆగస్టు 28: ముందుగా నాట్లు వేసిన వరి పొలాల్లో మురుగునీరు నిల్వ ఉండటం వల్ల పొటాష్ (ఎంఓపీ) లోపం ఏర్పడి ఆకులు గోధుమ లేదా కాషాయ రంగులోకి మారే అవకాశం ఉందని పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి. స్వాతి తెలిపారు. పొటాష్ లోపం ఉన్నప్పుడు ఆకుల అంచులు, భాగాలు కాషాయ రంగులోకి మారినప్పటికీ మధ్య ఈనె మాత్రం ఆకుపచ్చగా ఉంటుందని పంటల పరిశీలన సందర్భంగా ఆమె గుర్తించారు. ఈ పరిస్థితిని రైతులు పురుగు లేదా తెగులు ఉధృతిగా భావించి అనవసరంగా పురుగుమందులు, శిలీంద్రనాశక మందులు పిచికారీ చేయరాదని సూచించారు. ముందుగా పొలాల్లోని మురుగునీటిని బయటకు పంపించి, పొటాష్ లోపాన్ని నివారించే చర్యలు చేపట్టాలని తెలిపారు.

**పొటాష్ లోప నివారణకు చర్యలు**

ముందుగా పొలంలో నిల్వ ఉన్న మురుగునీటిని పూర్తిగా బయటకు తీసివేయాలి. ఎకరాకు 20 కిలోల పొటాష్ (మ్యూ) ఎరువు వేసి అనంతరం నీరు పెట్టాలి. ప్రత్యామ్నాయంగా 10 గ్రాముల మ్యూను ఒక లీటరు నీటిలో కలిపి, ఎకరాకు 100 లీటర్ల ద్రావణాన్ని ఆకులన్నీ తడిసేలా పిచికారీ చేయాలి. వారం రోజుల అనంతరం ఇదే విధంగా మరోసారి పిచికారీ చేయాలని సూచించారు.

రైతు సేవా కేంద్రాల్లో లభించే లిపొటాషియం రిలీజింగ్ బ్యాక్టీరియా (ఖ=దీ)లిను ఎకరాకు 500 మిల్లీలీటర్ల చొప్పున వినియోగించవచ్చు.

**కాండం కుళ్లు తెగులుపై అప్రమత్తత**

పొలాల్లో మురుగునీటిని ఎక్కువ కాలం నిల్వ ఉంచడం వల్ల తదుపరి దశలో కాండం కుళ్లు తెగులు సోకే అవకాశం ఉందని ఏడీఏ తెలిపారు. దీనిని నివారించేందుకు హెక్సాకోనజోల్ 2 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి, ఎకరాకు 200 లీటర్ల మందు ద్రావణాన్ని పిచికారీ చేయాలని సూచించారు.

వరి పంట కాషాయ రంగులోకి మారిందనే కారణంతో వెంటనే పురుగుమందులు లేదా తెగుళ్ల మందులు పిచికారీ చేయకుండా, ముందుగా పొటాష్ లోపాన్ని గుర్తించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని పి. స్వాతి రైతులకు సూచించారు.

# అసలైన సమాజ సేవకులు పారిశుధ్య కార్మికులే

## - బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుష్మా

**వేంపల్లె ప్రజాసీమ:**

సమాజ సేవల్లో అసలైన సమాజ సేవకులు పారిశుధ్య కార్మికులే అని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుష్మా అన్నారు. శుక్రవారం రక్షా బంధన్ ని పురస్కరించుకుని పారిశుధ్య కార్మికులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా, సురక్షితంగా ఉన్నారంటే అందులో పారిశుధ్య కార్మికుల పాత్ర మరువలేనిదని వెల్లడించారు. మనకి కార్మికులు రక్ష, మనం కార్మికులకు రక్ష అని.. మనమంతా దేశానికి రక్ష అని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో బిజెపి వాణిజ్య విభాగం అధ్యక్షుడు దొంతు సుమన్, దేవస్థానం సభ్యుడు సునీల్, నాయకులు శ్రీనివాసులు, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆనందోత్సాహాల నడుమ రక్షాబంధన్

## - రక్షాబంధన్ విశిష్టతపై విధ్యార్థులకు అవగాహన

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ఆనందోత్సాహాల నడుమ రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. శుక్రవారం రక్షా బంధన్ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో పండుగ విశిష్టతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ ప్రాముఖ్యతపై నృత్య ప్రదర్శనలు చేశారు. చిన్నారుల ఉత్సాహ భరితమైన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం విధ్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకుని సోదరభావం, ప్రేమ ఆప్యాయత అనుబంధాన్ని చాటుకున్నారు. కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ రక్షాబంధన్ అనేది కేవలం రాఖీ కట్టుకునే పండుగ మాత్రమే కాదని, ప్రేమ బాధ్యత నమ్మకం, గౌరవం పరస్పర రక్షణకు ప్రతీక అని వివరించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజంలోని ప్రతి ఒక్కరిని గౌరవించే మంచి విలువలను అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. చదువుతో పాటు సంస్కృతి సంప్రదాయాలు, మానవీయ విలువలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని విధ్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# అనంతంపల్లివద్ద కారు బీభత్సం

## ఆగి ఉన్న బైక్‌ను ఢీకొట్టి కరెంట్ స్తంభం కూల్చిన కారు

## తృటిలో తప్పిన ప్రాణాపాయం

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

తిరుపతి--కడప ప్రధాన రహదారిపై పుల్లంపేట మండలం అనంతంపల్లి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికులను భయాందోళనకు గురి చేసింది. రహదారి పక్కన నిలిపి ఉంచిన బైక్‌ను ఓ కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో పాటు విద్యుత్ స్తంభాన్ని కూడా బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పూర్తిగా ధ్వంసం కాగా, విద్యుత్ స్తంభం విరిగిపోయింది.

అదృష్టవశాత్తూ ప్రమాద సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. లేకపోతే భారీ ప్రమాదం జరిగి ఉండేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామస్థుల సమాచారం ప్రకారం, ప్రమాదానికి కారణమైన కారు సాధవారిపల్లి గ్రామానికి చెందినదిగా తెలిసింది. అనంతంపల్లి వద్ద భారీ మలుపు ఉండటం, వాహనం అతివేగంగా రావడం, ఆ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం ప్రమాదానికి ప్రధాన కారణాలని వారు పేర్కొన్నారు. ఈ ప్రధాన రహదారిపై గ్రామస్తులు, చిన్నపిల్లలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారని, తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో అనంతంపల్లి వద్ద తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు.



# పీట్ల అంజలికి భారతీయ జనతా పార్టీలో కీలక బాధ్యతలు

## - బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియామకం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన పీట్ల అంజలి నియమితులయ్యారు.ఈ మేరకు పార్టీ అధిష్టానం నియామక ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో శుక్రవారం అన్నమయ్య జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పులి నరేంద్ర కుమార్ రెడ్డిని పీట్ల అంజలి మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పీట్ల అంజలి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ ఎస్సీ మోర్చా రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధిగా తనను ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్,రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పులి నరేంద్ర కుమార్ రెడ్డి,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి,ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.బసవరాజు,ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నిమ్మనపల్లి పురుషోత్తం,బిజెపి నాయకులు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి,పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఎస్సీ విభాగాన్ని బలోపేతం చేసి,ఏపీలో భాజపాను అధికారంలోకి తీసుకొస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.



# నీటిఎద్దడి నివారణకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి

## - అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

## - చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ని పూర్తిస్థాయిలో నింపాలి

## - వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**



మదనపల్లె పట్టణ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నిసార్ అహమ్మద్ శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు.మదనపల్లెలో భవిష్యత్తులో తలెత్తే తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కోవాలంటే ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.ముఖ్యంగా చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లోకి నీరు వచ్చినప్పుడు దానిని సురక్షితంగా నిలువ చేసుకునే విధంగా శాండ్ రింగ్ బండ్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు.2011 జనగణన ఆధారంగా మదనపల్లె పట్టణ జనాభా సుమారు 1.36 లక్షలు పట్టణ జనాభా ప్రస్తుతం సుమారు రెండు లక్షలకు చేరువలో ఉందని అంచనాలు ఉన్నాయి.పట్టణ నీటి సరఫరా ప్రణాళికలో 2011 జనాభాకే రోజుకు సుమారు 1.83 కోట్ల లీటర్లు (18.3 ఎం.ఎల్.డి) నీరు అవసరం అవుతుందని,ప్రస్తుతం జనాభా సుమారు 2 లక్షలుగా పరిగణిస్తే రోజుకు సుమారు 2.7 కోట్ల లీటర్ల (27 ఎం.ఎల్.డి) నీటి అవసరం ఏర్పడుతుందన్నారు.అంటే మదనపల్లెకు నీటి సమస్య కేవలం వేసవిలో వచ్చే సమస్య కాదని,పట్టణ జనాభా పెరుగుతున్న కొద్దీ మరింత తీవ్రమయ్యే సమస్య అని ,నీటి కొరతను ప్రజల ప్రధాన సమస్యగా పరిగణించడం లేదని,ఇది ఇలాగే కొనసాగితే ప్రజా ఉద్యమం తప్పదని నిసార్ అహమ్మద్ పేర్కొన్నారు.పార్టీ పట్టణ అధ్యక్షుడు జింకా చలపతి,పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి మాట్లాడుతూ పుంగనూరు బ్రాంచ్ కెనాల్‌కు నీరు వచ్చినా చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో తగిన విధంగా నిల్వ చేసుకునే పరిస్థితి లేకపోతే ఆ నీటిని మదనపల్లె ప్రజలకు ఎలా ఉపయోగించగలమని ప్రశ్నించారు.ఇప్పటికే చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను పుంగనూరు బ్రాంచ్ కెనాల్‌కు అనుసంధానం చేసి మదనపల్లె మున్సిపాలిటీకి తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్రాజెక్టు రూపొందించబడింది.ప్రాజెక్టు వివరాల ప్రకారం పుంగనూరు బ్రాంచ్ కెనాల్‌కు 8.10 క్యూమెక్స్ డిజైన్ డిశ్చార్జ్‌ను పేర్కొన్నారు.అందువల్ల కాలువకు నీరు వచ్చే సమయంలో దాన్ని సమర్థవంతంగా నిల్వ చేసుకునే ఏర్పాట్లు ముందుగానే పూర్తిచేయడం అత్యంత అవసరమని ఆయన అన్నారు.నియోజకవర్గం పరిశీలకురాలు ఎన్.అనీషా రెడ్డి,సీనియర్ నాయకులు ఎన్.శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు అనిశ్చితంగా మారుతున్న నేపథ్యంలో మదనపల్లె వంటి నీటి కొరత ప్రాంతాల్లో ముందస్తు నీటి నిల్వలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని,కూటమి ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదన్నారు .ప్రజలు ట్యాంకర్ల కోసం ఎదురు చూసే పరిస్థితి రాకుండా,భూగర్భ జలాలపై మాత్రమే ఆధారపడ కుండా ,అందుబాటులో ఉన్న కాలువ జలాలను సమర్థవంతంగా నిల్వ చేసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.మదనపల్లె ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వ బాధ్యత. నీరు వచ్చే అవకాశం ఉన్నప్పుడు దాన్ని నిల్వ చేసుకునే మౌలిక వసతులు సిద్ధంగా లేకపోవడం ప్రజల పట్ల నిర్లక్ష్యమే. చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి, మదనపల్లె ప్రజల దాహార్తిని శాశ్వతంగా తీర్చే చర్యలు చేపట్టాలి అని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శ్రీనివాసులు, గుండ్లూరు రఫీక్,సలీం,ఈశ్వర్ నాయక్,సుధాకర్,నాయకులు యూనస్,బయ్యా రెడ్డి,కొత్తపల్లి మహేష్,మాధవ రెడ్డి,సోషల్ మీడియా జిల్లా కార్యదర్శి ఆవుల సోమశేఖర్ రెడ్డి,నారాయణ రెడ్డి,జి.వి ప్రసాద్,ఎన్. నవాజ్ అలీ ఖాన్,తాజ్ బాషా (క్వాలిటీ నట్స్),నూర్ మొహమ్మద్ ఖాన్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి,బొమ్మిశెట్టి మధు,రాజేశ్,ఆవుల విశ్వనాథ్,జాఫర్,రియాజ్,శారదా రెడ్డి,మంజుల,నాగమణి,వినుతా భాయి,శ్రీకాంత్ రెడ్డి,మహేశ్ రెడ్డి,షేక్ జబి,ముజీబ్,ఫిరోజ్,షేక్ జబి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# అంగరంగ వైభవంగా గురజాల అనిరుధ్ జన్మదిన వేడుకలు

## - హాజరైన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

## - తరలివచ్చిన బంధువులు,అతిరథ మహారథులు





**మదనపల్లె (ప్రజా సీమ) :**

గురజాల చెన్నకేశవలు నాయుడు,రజినిల మనువడు,చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్,ప్రతిమల సోదరుడు గురజాల జీవన్,నీరజల కుమారుడు గురజాల అనిరుధ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ప్రముఖ శక్తిక్షేత్రమైన శ్రీ బోయకొండలో పండుగ వాతావరణంలో జరిగాయి.ఈ వేడులకు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు,కూటమి నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.ఇందులో భాగంగా కట్ చేసి అనిరుధ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాల్లో గురజాల కుటుంబానిది ప్రత్యేక స్థానమన్నారు.ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడంలో గురజాల కుటుంబం ముందుంటుందన్నారు.ప్రస్తుత చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్నారని కొనియాడారు.అనిరుధ్ ఉన్నత విద్యలను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించి గురజాల కుటుంబ కీర్తి ప్రతిష్టలు పెంచాలని ఆకాంక్షించారు. అనంతరం గురజాల జీవన్ మాట్లాడుతూ శక్తి స్వరూపిణి,కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ బోయకొండ గంగమ్మ తల్లి సన్నిధానంలో తన కుమారుడి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.మా ఆహ్వానం మేరకు నా కుమారుడు అనిరుధ్ పుట్టినరోజు వేడుకలకు విచ్చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి మా కుటుంబం తరఫున పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు సీడ్ మల్లికార్జున నాయుడు,రన్ టివి సిఈఓ సిరివేలు చరణ్ నాయుడు,పాత్రికేయులు పాల్గొన్నారు.

# మదనపల్లిలో అట్టహాసంగా ఆధ్య ఆసుపత్రి ప్రారంభం

## - శుభాకాంక్షలు తెలిపిన రెడ్డిసంక్షేమ సంఘం ప్రతినిధులు





**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధ్య ఆసుపత్రి శుక్రవారం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది.డాక్టర్ సనత్ రెడ్డి,డా.పావని ఆధ్వర్యంలో ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేశారు.ఆసుపత్రి ప్రారంభోత్సవానికి మదనపల్లి రెడ్డి సంఘం ప్రతినిధులు హాజరై ఆసుపత్రి నిర్వాహకులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు,ఆధ్య ఆసుపత్రి భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెంది మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు.వైద్య రంగంలో సేవాభావంతో ముందుకు సాగుతున్న డా.పావని,డా.సనత్ రెడ్డి దంపతుల కృషిని రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అండ్ ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,పీలేరు మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి,అనీషా రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మనూజ రెడ్డి,రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుడిబండ రవి కుమార్ రెడ్డి,సెక్రటరీ డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి,ఉపాధ్యక్షులు వి సాంబశివరెడ్డి,ట్రెజరర్ గిరిధర్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి,న్యాయ సలహాదారులు శేషారెడ్డి, వివిఎస్ఆర్ గ్రాండ్ అధినేత సుధాకర్ రెడ్డి,శాంతారామ్ హాస్పిటల్స్ డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి,డా.మానస,డా శివా రెడ్డి,డా.ఎన్.ఎం రెడ్డి,డా.ప్రవీణ్ కాంత్ రెడ్డి,డా.విశ్వకిరణ్ రెడ్డి,ఎమర్జెన్సీ హాస్పిటల్ డా.శ్రీధర్ రెడ్డి,డా.ప్రవీణ్ కుమార్ రెడ్డి,డా నిరీష్ రెడ్డి,రమా నేత్రాలయ డాక్టర్ మహేష్ కుమార్ రెడ్డి,స్కిన్ కేర్ డాక్టర్ ఆనంద్ రెడ్డి,పుంగనూరు రెడ్డి సంఘం నాయకులు డాక్టర్ శరన్ కుమార్ రెడ్డి,డా.రామిరెడ్డి, వి.ఎస్ రెడ్డి,బయ్యా రెడ్డి,ఇంజనీర్ సుదర్శన్ రెడ్డి,గోల్డెన్ వ్యాలీ విద్యాసంస్థల రమణారెడ్డి,సాయి చైతన్య కాలేజ్ రాజేశ్వర్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మాధవరెడ్డి,కో-ఆర్డినేటర్ ఎన్ సాంబశివా రెడ్డి,కమిటీ మెంబర్స్ జయ నారాయణ రెడ్డి,చంద్రారెడ్డి,మస్తాన్ రెడ్డి, ఆవుల సోమశేఖర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ బాల గంగాధర్ రెడ్డి,జి.మస్తాన్ రెడ్డి,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,తట్టి హరికృష్ణ రెడ్డి,శ్యామ్ రెడ్డి,కోసువారిపల్లి కిషోర్ రెడ్డి,కే.భాస్కర్ రెడ్డి,వి.శ్రీకాంత్ రెడ్డి, గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలపై దృష్టి సారించాలి

## - "ఇండస్ట్రీ-రెడీ డెవ్ఒప్స్"పై మిట్స్‌లో అవగాహన వర్క్‌షాప్






**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) విభాగం మరియు మిట్స్ ఐఈఈఈ ఆధ్వర్యంలో ఇండస్ట్రీ-రెడీ డెవ్ఒప్స్ : ఫ్రమ్ కోడ్ టు డిప్లాయ్‌మెంట్ (ఇండస్ట్రీ - రెడీ దేవోప్స్ : ఫ్రమ్ కోడ్ టు డెప్లాయిమెంట్ ) అనే అంశంపై శుక్రవారం అవగాహన వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెంగళూరుకు చెందిన ఫెడిలిటీ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్‌లో సైట్ రిలయబిలిటీ ఇంజనీర్ లీడ్ రంజన్ బిస్వాల్,మార్కెటింగ్ బ్రాండ్ కన్సల్టెంట్,ఇండస్ట్రీ ఎక్స్‌పర్ట్ పంకజ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పంకజ్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక ఐటీ పరిశ్రమలో సాఫ్ట్‌వేర్ అభివృద్ధి నుంచి అప్లికేషన్‌ను తుది వినియోగంలోకి తీసుకురావడం వరకు ప్రతి దశలో డెవ్ఒప్స్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.సాంకేతిక రంగంలో వేగంగా వస్తున్న మార్పులను విద్యార్థులు నిరంతరం అధ్యయనం చేస్తూ,పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.కోడ్ అభివృద్ధి నుంచి అప్లికేషన్‌ను క్లౌడ్‌లో విజయవంతంగా డిప్లాయ్ చేయడం వరకు జరిగే ప్రక్రియను విద్యార్థులకు వివరించారు.డేటా సెక్యూరిటీ,బ్యాకప్ సదుపాయాలు,ఆటోమేషన్,తక్కువ వ్యయంతో అధిక సామర్థ్యం,వేగవంతమైన సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ మరియు డిప్లాయ్‌మెంట్ వంటి ప్రయోజనాలను డెవ్ఒప్స్,క్లౌడ్ టెక్నాలజీలు అందిస్తున్నాయని పేర్కొన్నారు .వర్క్‌షాప్‌లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఎడబ్ల్యూఎస్) ,డెవ్ఒప్స్ టూల్స్ ,ఆటోమేషన్ ప్రాసెస్‌లు,సెక్యూరిటీ,సిస్టమ్ ఇంటిగ్రేషన్,క్లౌడ్ ఆధారిత అప్లికేషన్ డెవలప్‌మెంట్,డిప్లాయ్‌మెంట్ మరియు మానిటరింగ్ వంటి అంశాలపై నిపుణులు ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించారు. విద్యాంస్థలు డెవ్ఒప్స్, ఎడబ్ల్యూఎస్,మైక్రోసాఫ్ట్ అజూర్,గూగుల్ క్లౌడ్ వంటి ఆధునిక ప్లాట్‌ఫార్మ్‌లపై నైపుణ్యాలను పెంపొందించు కుంటే ఐటీ రంగంలోని విస్తృత ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవచ్చని నిపుణులు సూచించారు.ప్రాక్టికల్ పరిజ్ఞానం,క్లౌడ్ టెక్నాలజీలపై అవగాహన,ఆటోమేషన్ నైపుణ్యాలు భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు ఎంతో దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీన్-స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్తా,కో-ఆర్డినేటర్ డాక్టర్ సచికంట దాస్,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతిలింగేశ్వర స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు

## రూ.54,170 ఆదాయం.. ఆలయ ఖాతాలో జమ

పుల్లంపేట ప్రజాసీమ న్యూస్: పుల్లంపేట మండల కేంద్రంలోని శ్రీ పర్వతవర్ధిని దేవి సమేత శ్రీ శాంతిలింగేశ్వర స్వామి దేవస్థానంలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. దేవదాయ శాఖ ఈవో నూక వెంకట సుబ్బారెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన లెక్కింపులో హుండీ ద్వారా రూ.54,170 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా హుండీ ఆదాయాన్ని ఆలయ అధికారిక ఖాతాలో జమ చేసి, అర్చకులు, ఆలయ సిబ్బంది, కూలీల వేతనాల చెల్లింపులకు వినియోగించనున్నట్లు ఈవో తెలిపారు. అలాగే ఆలయంలోని బంగారు, వెండి ఆభరణాలను నిబంధనల ప్రకారం తూకం వేసి పరిశీలించి, సంబంధిత అర్చకులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

ఆలయ ఆర్థిక వ్యవహారాలు పారదర్శకంగా నిర్వహిస్తూ, భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్, ప్రధాన అర్చకుడు చపాటి నాగరాజు స్వామి, విశ్రాంత ఉద్యోగులు మరియు గ్రామస్తులు చింతగింజల గోపినాథ్, శ్రీరాములు. కంబాల శ్రీనివాసులు. సాయిబాబా.చంగల్‌రాయుడు, కుమార్ పాల్గొన్నారు.





# చైతన్య సంస్థలో వేడుకను తలపించిన రాఖీ పౌర్ణమి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ మరియు ఆనంద వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థలోని చిన్నారులు,వృద్ధులు ఆనందోత్సాహాల మధ్య రాఖీ పండుగను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.పి.ఆనందన్,అడ్మిన్ డైరెక్టర్ డా.జి.సుబ్రహ్మణ్యం పాల్గొని రాఖీ పౌర్ణమి విశిష్టతను,సోదరభావం,ప్రేమ,ఆప్యాయత మరియు పరస్పర రక్షణకు ఈ పండుగ ప్రతీక అని చిన్నారులకు వివరించారు.సమాజంలో ఐక్యత,మానవతా విలువలు పెంపొందించడంలో రాఖీ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.అనంతరం సంస్థ జనరల్ సెక్రటరీ ఎ.కవితా రాణి చిన్నారులకు రాఖీలు,తినుబండారాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పిల్లలు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని నేను నీకు రక్షణ,నువ్వు నాకు రక్షణ అనే భావనతో పరస్పరం ప్రేమాభిమానాలను వ్యక్తపరిచారు.పిల్లలు ఆనందంగా రాఖీ వేడుకల్లో పాల్గొని పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.అలాగే ఆనంద వృద్ధాశ్రమంలో నివసిస్తున్న అవ్వలు,తాతలు కూడా ఒకరికొకరు రాఖీలు ధరించి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.వృద్ధులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది,సభ్యులు,చిన్నారులు మరియు వృద్ధాశ్రమ నివాసులు పాల్గొని రాఖీ పౌర్ణమి వేడుకలను విజయవంతం చేశారు.






# మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా న్యాయవాది సుధాకర్ బాబ్జీ సేవలు నిలిపివేత

**కడప, ఆగస్టు 28 (ప్రజాసీమ):**

కడప నగరపాలక సంస్థకు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా 2017 మే 10వ తేదీ నుంచి సేవలందిస్తున్న న్యాయవాది ఎం. సుధాకర్ బాబ్జీ సేవలను ఆగస్టు 2026 నుంచి నిలిపివేయాలని నగరపాలక సంస్థ నిర్ణయించింది. ఈ మేరకు కడప నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ పి. భవానీ ప్రసాద్ కడప బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి లేఖ రాశారు.నగరపాలక సంస్థకు సంబంధించిన మున్సిపల్, సివిల్, సర్వీస్, పన్నులు, ఆస్తులు తదితర స్థానిక సంస్థలకు సంబంధించిన వ్యవహారాల్లో తగిన అనుభవం, అర్హత కలిగిన న్యాయవాదుల పేర్లతో ఒక ప్యానెల్‌ను ప్రతిపాదించాలని లేఖలో కోరారు. ప్రతిపాదిత న్యాయవాదుల ప్రొఫైళ్లు, నమోదు వివరాలు, వృత్తిపరమైన అనుభవానికి సంబంధించిన వివరాలను కూడా సమర్పించాలని సూచించారు. అందిన ప్యానెల్ ఆధారంగా వర్తించే నిబంధనలు, విధానాల ప్రకారం కొత్త మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌ను ఎంపిక చేసి నియమించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించాలని లేఖలో పేర్కొన్నారు.

# రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ బాబుని కలిసిన రామకృష్ణ ఆచారి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఏపీ ఐటీ,మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ బాబుని శుక్రవారం విజయవాడలో అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణానికి చెందిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి మర్యాదపూర్వకంగా కలిశారు.ముందుగా రామకృష్ణ ఆచారిని మంత్రి ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ తన తండ్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మంత్రి లోకేష్ సంపూర్ణ సహకారం అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు.పాలనలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి ఐటీ,విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు.రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని,గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందుతోందంటే అది మంత్రి నారా లోకేష్ చొరవేన్నారు.అదేవిధంగా విశ్వబ్రాహ్మణుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు.మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో కలిసి నియోజకవర్గం అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను వివరించగా ప్రత్యేకంగా ప్రశంసించారన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల అఖండ విజయానికి శక్తివంచన లేకుండా పనిచేయాలని సూచించారన్నారు.



# తాగునీటి సమస్య,సిసి రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

## - నియోజకవర్గం అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయింపు

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం





**మదనపల్లె (ప్రజా సీమ) :**

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాంతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా త్రాగునీటి సమస్యపైన సిమెంట్ రోడ్ల నిర్మాణంపైన మరియు వ్యవసాయ ఉద్యాన శాఖల గురించి సమీక్షా చేసే ఆ శాఖకు సంబంధించిన అధికారులు గైర్హాజరు కావడంతో ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు సమస్యలు ఎవరితో చెప్పుకోవాలని,మండల సర్వసభ్య సమావేశానికి ఎవరైతే గైర్హాజరయ్యారో వారందరికీ నోటీసులు ఇచ్చి వివరణ కోరాలని ఎంపీడీవోని ఆదేశించారు.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి దాదాపు 45 కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్ల నిర్మాణాలు చేయడం జరిగిందని,డిఎంఎఫ్ నిధులతో లింక్ రోడ్లని దాదా 10 కోట్లతో వేయడం జరిగిందన్నారు. మదనపల్లి - రామసముద్రం,మదనపల్లి - నిమనపల్లి రోడ్లు ఈ ప్రభుత్వం ఏర్పడిన నాటికి ఎంతో దయనీయస్థితిలో ఉండేవని,ఆ రోడ్లని బాగు చేయడంతో నేడు అందరూ ప్రశాంతంగా ప్రయాణాల్ని సాగిస్తున్నారని ఎమ్మెల్యే తెలియజేశారు.ఎక్కడ సమస్య వున్నా అక్కడ తప్పక నేను ఉంటానని ముందుండి సమస్యలను పరిష్కరిస్తానని ,నిధుల సమస్య వెంటాడుతున్నప్పటికీ ఏదో ఒకరకంగా ప్రతి సమస్యని తీర్చుతున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ సమావేశం ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎంపీటీసీలకు, జడ్పిటిసిలకి చిట్టచివరి సమావేశం కావడంతో వారికి అందరికీ శాసనసభ్యులు ఈ ఐదు సంవత్సరాలు ఎంతో ఓపికగా ప్రజలకు సేవలు అందించినందుకుగాను వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.తదుపరి రాఖీ పండుగను పురస్కరించుకొని మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన మహిళలందరూ ఎమ్మెల్యేకి రాఖీని కట్టి ఘనంగా సత్కరించారు.ఇందులో భాగంగా ముఖ్యమంత్రి వారితో పేదరిక నిర్మూలన తీసుకోవాల్సిన చర్యలు పి-ఫోర్ గురించి జరిగిన వీడియో కాన్ఫరెన్సులో అధికారులతో కలిసి శాసనసభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇ.రెడ్డమ్మ,మండల ప్రత్యేక ఆహ్వానితులు వెలుగు చంద్ర,ఎంపీడీవో తాజ్ మస్రూర్,డిప్యూటీ ఎంపీడీవో తిరుపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు, చెరువులకు హద్దులు ఏర్పాటు చేయాలి

## ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేందుకు సమగ్ర రీ-సర్వే చేపట్టాలి

## ఆర్డీఓ విజయలక్ష్మికి మాలమహానాడు నేత తుమ్మల ధరణ్‌కుమార్ వినతి

**పీలేరు ప్రజాసీమ:**

ప్రభుత్వ భూములు, చెరువులు ఆక్రమణలకు గురికాకుండా రెవెన్యూ అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి, వాటికి స్పష్టమైన సరిహద్దులు ఏర్పాటు చేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్‌కుమార్ కోరారు. ఈ మేరకు శుక్రవారం పీలేరు రెవెన్యూ డివిజన్ అధికారి విజయలక్ష్మిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ధరణ్‌కుమార్ మాట్లాడుతూ దొడ్డిపల్లి గ్రామ పరిధిలోని కాకులారంపల్లి పంచాయతీలో ఉన్న పలు ప్రభుత్వ భూములు, చెరువులకు సరైన హద్దులు లేకపోవడంతో భవిష్యత్తులో ఆక్రమణలకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 1954లో గయాళ్లు, గుట్టభూమి, పోరంబోకు భూములు సుమారు 20 ఎకరాలు ఉన్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా సర్వే నంబర్ 1940లో పెద్ద ఎర్రంకుంట చెరువు, సర్వే నంబర్ 1937లో చిన్న ఎర్రంకుంట చెరువు ఉన్నాయని తెలిపారు. ఈ చెరువులు గ్రామ ప్రజలకు తాగునీరు, సాగునీటితో పాటు భూగర్భ జలాల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు.చెరువులు ఆక్రమణలకు గురై వాటి విస్తీర్ణం తగ్గిపోతే భవిష్యత్తులో భూగర్భ జలాలు అడుగంటిపోయి గ్రామ ప్రజలు తాగునీరు, సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వానికి చెందిన గయాళ్లు, గుట్టభూములు, పోరంబోకు భూములను భవిష్యత్తులో ప్రభుత్వ అవసరాలకు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకునేలా సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.కావున సర్వే నంబర్లు 1954, 1940, 1937లోని భూములను రెవెన్యూ అధికారులతో అధికారికంగా రీ-సర్వే చేయించి, వాటి హద్దులను గుర్తించి స్పష్టమైన సరిహద్దులు ఏర్పాటు చేయాలని ఆర్డీఓ విజయలక్ష్మిని కోరారు.ఇటీవల ఆగస్టు 24న ఓ ప్రముఖ



దినపత్రికలో పీలేరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు సంబంధించి ఆక్రమణలపై వచ్చిన కథనాన్ని కూడా ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ ఆస్తులు, చెరువులు ఆక్రమణలకు గురికాకుండా ముందస్తు చర్యలు తీసుకుని వాటిని భవిష్యత్ తరాలకు పరిరక్షించాలని కోరారు.ఈ సమస్యపై జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి, సీసీఎల్ఏ కమిషనర్, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లి మాలమహానాడు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయనున్నట్లు తుమ్మల ధరణ్‌కుమార్ తెలిపారు.

# 10మంది జూదరులు అరెస్టు.. రూ. 1.51 లక్ష స్వాధీనం

## - సీఐ టి.నరసింహులు

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక పట్టణ శివారులోని అలవలపాడు క్రాస్ సమీపంలో 10 మంది జూదరులను అరెస్టు చేసి, వీరి వద్ద నుంచి రూ. 1.51 లక్ష నగదు స్వాధీనం చేసుకున్నట్లు వేంపల్లె సీఐ టి.నరసింహులు వివరాలు వెల్లడించారు. శుక్రవారం రాబడిన సమాచారం మేరకు సీఐ టి.నరసింహులు, ఎస్సై తిరుపాల్ నాయక్ తన సిబ్బందితో కలిసి జూదం ఆడుతున్న వారిపై దాడులు నిర్వహించారు. వీరిని అదుపులోకి తీసుకుని స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. జూదం, బహిరంగ మద్యం తదితర వాటికి దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# బ్రహ్మాండంగా ఆధ్య ఆసుపత్రి నూతన భవనం ప్రారంభం

## - హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,శ్రీరామ్ చినబాబు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పట్టణంలోని ప్రశాంత్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆద్య హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం వేడుకగా జరిగింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా ముఖ్య నేతలంతా హాజరయ్యారు.రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ఆయన సతీమణి డాక్టర్ శైలజలు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి,రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ సనత్ రెడ్డి,డాక్టర్ టి.పావని రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆద్య హాస్పిటల్ అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు.ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ ఆసుపత్రి మంచి పేరు పొందాలని ఆకాంక్షించారు.ఆసుపత్రిలో అధునాతన ల్యాబ్ సౌకర్యం,పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రశంసించారు.ఇప్పటికే ఆద్య ఆసుపత్రి మదనపల్లి పరిసర ప్రాంతాల్లో ప్రసిద్ధిగాంచిందని,ముమ్ముందు మరింత అభివృద్ధి సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు యలగిరి దొరస్వామి నాయుడు,కోటూరి ఈశ్వర్,వివిఎస్ఆర్ గ్రాండ్స్ అధినేత సుధాకర్ రెడ్డి,బండి అమర,జయరామి రెడ్డి,లోకేష్ రెడ్డి,తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్,ప్రభు గౌడ్,బీజేపీ యువ నాయకులు శ్రీకాంత్,శ్రీగుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ కుమార్,వైద్యులు,ఆసుపత్రి నిర్వాహకులు,స్థానిక ప్రముఖులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పిఠాపురంలో అప్‌సైకిల్డ్ ప్లాస్టిక్ బస్ షెల్టర్ల ఏర్పాటుకు ఎన్విజన్ ఎనర్జీ ఇండియా రూ.10 లక్షల సీఎస్ఆర్ సహాయం

**పిఠాపురం,(ప్రజా సీమ )**

పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధిలో భాగంగా ఎన్విజన్ ఎనర్జీ ఇండియా సంస్థ పిఠాపురం పట్టణంలో అప్‌సైకిల్డ్ ప్లాస్టిక్ జోన్ బస్ షెల్టర్ ఏర్పాటుకు రూ.10 లక్షల చెక్కును పిఠాపురం మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ డా" ఎన్ వి శివరామ్ ప్రసాద్ మరియు అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ మాధవి సమక్షంలో పాడా కార్యాలయంవద్ద ఎన్విజన్ ఎనర్జీ ఇండియా సంస్థ ప్రతినిధులు అందచేయ్యడం జరిగింది. ఎన్విజన్ ఎనర్జీ ఇండియా సంస్థ స్మార్ట్ విండ్ టర్బైన్లు, గ్రిడ్‌కు అనుసంధానిత యుటిలిటీ-స్కేల్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్ మరియు డిజిటల్ సొల్యూషన్స్ రంగాల్లో సేవలు అందిస్తోంది.సీఎస్ఆర్‌లో భాగంగా పర్యావరణ విభాగం కింద చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా ల్యాండ్‌ఫిల్‌కు చేరే ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, వాటిని అప్‌సైకిల్ చేసి పర్యావరణహిత బస్ షెల్టర్ల నిర్మాణానికి వినియోగించనున్నారు. పిఠాపురంతో పాటు కర్నూలు, అనంతపురం, మంగళగిరి, కుప్పం ప్రాంతాల్లో మొత్తం 5 అప్‌సైకిల్డ్ ప్లాస్టిక్ బస్ షెల్టర్లను ఏర్పాటు చేయాలని సంస్థ నిర్ణయించింది.అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించిన గ్రీన్ వాల్ కారిడార్ కార్యక్రమంలో భాగంగా కాకినాడ ప్రాంతంలో 10,000 మడ (మంగ్రూవ్) మొక్కలను నాటేందుకు ఎన్విజన్ ఎనర్జీ ఇండియా ప్రణాళిక సిద్ధంగా ఉంది అని ఎన్విజన్ ఎనర్జీ ఇండియా ప్రతినిధులు తెలిపారు.పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (గ్రూణా) మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుస్థిర అభివృద్ధి, స్వచ్ఛమైన సాంకేతికత, పర్యావరణ పరిరక్షణకు ఇస్తున్న ప్రాధాన్యతతో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందని ఎన్విజన్ ఎనర్జీ ఇండియా ప్రతినిధులు తెలిపారు.



# ఘనంగా పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వేంపల్లె ప్రజాసీమ:**

1996-97 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం చక్రాయపేట మండలం గండి వీరాంజనేయ స్వామి ఆలయ సమీపంలో ఆ విద్యా సంవత్సరంలో చదివిన విద్యార్థులందరూ వివిధ ప్రాంతాల నుంచి ఒకచోటుగా చేరి కలుసుకున్నారు. వివిధ రంగాలలో స్థిరపడి ఉన్న వారందరూ ఒకచోటిగా చేరడంతో అందరూ ఆరోజు ఆనందంగా గడుపుతున్నారు. తమ పిల్లలు ఏమేమి చదువుతున్నారు.. తదితర విషయాలు తెలుసుకొని సంతోషపడ్డారు. ఒకరికి ఒకరు తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం అప్పటిలో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అలాగే అల్పాహార విందును ఏర్పాటు చేసుకొని ఆరగించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గురురాజ ప్రసాద్, విజయ్ కుమార్, వేమయ్య, రవిశంకర్, గడ్డం శ్రీనివాసులు, చెన్నకేశవులు, మైకేల్, కృష్ణయ్య, రాఘవ తదితరులు పాల్గొన్నారు.



# దూసుకుపోతున్న ఇరుముడి

గ్రామీణ ప్రాంతాల్లో భారీగా టిక్కెట్ల అమ్మకం

మాస్ మహారాజా రవితేజ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతూ మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. విడుదలైనప్పటి నుంచి వరుసగా రికార్డులు సృష్టిస్తున్న ఈ చిత్రం తాజాగా ఆన్‌లైన్ టికెట్ విక్రయాల్లో సరికొత్త మైలురాయిని చేరుకుంది. ప్రముఖ టికెటింగ్ ఎ÷-లాట్‌ఫార్మ్‌లైన బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ యాప్స్ ద్వారానే 'ఇరుముడి'కి 55 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడయ్యాయి. ఒక ప్రాంతీయ చిత్రానికి ఈ స్థాయిలో టికెట్ సేల్స్ నమోదు కావడం ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.రవితేజ మాస్ అప్పీల్, ఎమోషనల్ డ్రామా, యాక్షన్ ఎపిసోడ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుండటంతో థియేటర్లలో ప్రేక్షకుల రద్దీ కొనసాగుతోంది. ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి మాస్ ప్రేక్షకుల వరకు అన్ని వర్గాల నుంచి మంచి ఆదరణ లభిస్తుండటంతో సినిమా కలెక్షన్ల పరంగా కూడా దూసుకుపోతోంది. బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'ఇరుముడి' ఇప్పుడు టికెట్ విక్రయాల్లోనూ తన సత్తా చాటుతూ కొత్త రికార్డులను లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం చిత్రానికి ఉన్న జోరు చూస్తుంటే రాబోయే రోజుల్లో మరిన్ని మైలురాళ్లు అందుకోవడం ఖాయమనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.




# ప్యారడైజ్ నుంచి నేడు యెష నాగుల పాట విడుదల

టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ 'ది ప్యారడైజ్' సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాలోని రెండో సింగిల్ డిజిటల్ లాంచ్‌కు రంగం సిద్ధమైంది. 'యెష నాగుల' అంటూ సాగే ఈ పాటను శనివారం అధికారికంగా విడుదల చేయనుండగా.. దానికి ముందుగా ఈరోజు సాయంత్రం ఈ సాంగ్‌ను అనిరుధ్ కన్సర్ట్‌లో పాడబోతున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ పాటకు శ్యామ్ లిరిక్స్ అందించగా.. జంగి రెడ్డి, సందీప్ కుమార్ ఆలపించారు. అలాగే సందీప్ మాస్టర్ ఈ పాటకు కొరియోగ్రఫీ చేయడం విశేషం. ఇదిలా ఉంటే, ఈ చిత్రంలో మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలీ కులకర్ణి, సంపూర్ణేష్ బాబు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 24, 2026న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ఖరారు చేశారు.



# శూర్పణఖ ఓ భిన్నమైన వ్యక్తిత్వం ఉన్న మహిళ: రకుల్

రామాయణ స్క్రిప్ట్ తనకు శూర్పణఖలోని కొత్త కోణాలను అన్వేషించడంలో సహాయపడిందని కథానాయిక రకుల్ ప్రీత్ సింగ్ అన్నారు. ఇప్పుడామె నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న 'రామాయణ: పార్ట్ 1' చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో ఆమె రావణుడి సోదరి అయిన శూర్పణఖ పాత్రలో కనిపించనుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్ ఈ సినిమాలోని తన పాత్ర గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. శూర్పణఖ జీవితంలోని ఇంతకుముందు తెలియని కొన్ని కోణాలు ఈ పాత్ర చేయటం ద్వారా తెలుసుకున్నాను. ఆమె గురించి నాకు తెలియని విషయాలు చాలా ఉన్నాయి. నేను ఈ స్క్రిప్ట్ చదివినప్పుడు, లక్ష్మణుడు ఆమె ముక్కును కోసిన సంఘటన కంటే ముందు, ఆ తర్వాత ఆమె జీవితం గురించి చాలా విషయాలు అందులో ఉన్నాయి. నేను ఈ పాత్ర చేయడం ద్వారా నాకు ఇవన్నీ ఆసక్తిగా అనిపించాయి. అందుకే నాకు ఈ పాత్ర చాలా బాగా నచ్చింది. శూర్పణఖ వ్యక్తిత్వంలోని విభిన్న కోణాలకు నేను ఆకర్షితురాలినయ్యాను. లంకలో ఆమెను అత్యంత అందమైన మహిళ అని అనేవారు. ఆమెకు అహం ఉండేది. చరిత్ర తరచుగా ఆమెను ఒక భయంకరమైన ప్రతినాయకురాలిగా మాత్రమే గుర్తుంచుకున్నప్పటికీ శూర్పణఖలోని సహజసిద్ధమైన సంక్లిష్టతే నేను ఈ పాత్రను పోషించేలా చేసిందంటూ చెప్పుకొచ్చింది.



## నేడు కింగ్ 100 టైటిల్ గ్లింప్స్ విడుదలకు సిద్ధం



టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఆయన కెరీర్‌లో వందో మైలురాయిగా నిలుస్తున్న ప్రతిష్టాత్మక 'కింగ్ 100' సినిమాకు సంబంధించిన అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. యువ దర్శకుడు రా. కార్తీక్ దర్శకత్వంలో అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై ఈ చిత్రం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. నాగార్జున పుట్టినరోజు కానుకగా ఆగస్టు 29 ఉదయం 9 గంటలకు 'కింగ్ 100' సినిమాకు సంబంధించిన టైటిల్ గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఫాస్టెన్ యువర్ సీట్‌బెల్ట్స్ రేపటి నుంచి కింగ్ ఆధిపత్యం మొదలవ్వబోతోంది అంటూ చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో పంచుకున్న ఈ అనౌన్స్‌మెంట్ ప్రస్తుతం అక్కినేని అభిమానుల్లో భారీ అంచనాలను పెంచుతూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.

## జివితో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న చిరు



తన మిత్రుడు జీవీ నారాయణ రావు అంత్యక్రియలకు హాజరయిన చిరంజీవి ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన చిరంజీవి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నారాయణ రావుతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. 1977 నుంచి మా ఇద్దరి మధ్య పరిచయం. ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో కలుసుకున్నాం. తను అప్పటికే సీనియర్ స్టూడెంట్. మేం ట్రైనింగ్‌లో ఉన్నప్పుడు తన అనుభవాలు పంచుకునేవాడు. చాలా క్లోజ్‌గా ఉండేవాళ్లం. తర్వాత ఇండస్ట్రీలో ఎవరికి వాళ్లం బిజీ అయ్యాం. నా సినిమాల్లోనూ ఆయన నటించారు. ఆ తర్వాత మా బాధ్యతల వల్ల ఇద్దరి మధ్య గ్యాప్ వచ్చింది. యాదృచ్ఛికం ఏంటంటే.. పది రోజుల క్రితం కూడా 'మంచుపల్లకి' చూశాను. అందులో ఆయన కీలకపాత్రలో నటించారు. ఆ సినిమా స్ఫూర్తితో కొత్త కంటెంట్‌తో, ఐదుగురు కొత్త వాళ్లతో ఒక స్టోరీ రాశానని జీవీ చెప్పారు. నన్ను చూడాలన్నారు. దాని గురించి మాట్లాడిన తర్వాత ఇద్దరం కలిసి ఓ ఫొటో దిగాం. బహుశా ఆయన చివరి ఆలోచనలు నాతో పంచుకున్నారేమో. చాలా మొండి మనిషి. ఏ విషయాన్నీ లెక్క చేయడు అని తన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

# 18న వస్తోన్న అనుమాన పక్షి

డిజె టిల్లు'తో సెన్సేషనల్ డెబ్యూను అందుకున్న దర్శకుడు విమల్ కృష్ణ రెండో సినిమా 'అనుమాన పక్షి'. రాగ్ మయూర్ హీరోగా ఈ సినిమాను రాజీవ్ చిలక, రాజేశ్ జగ్తియాని, హీరాచంద్ దండ్ నిర్మించారు. తొలి చిత్రం తరహాలోనే ఈ సినిమానూ యునిక్ కామెడీ ఎంటర్ టైనర్ గా విమల్ కృష్ణ తెరకెక్కించారు.తమ 'అనుమాన పక్షి' చిత్రం సెప్టెంబర్ 18న థియేటర్లలోకి రానుందని చిత్ర నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల తేదీని తెలియజేస్తూ ఓ ఆసక్తికరమైన పోస్టర్‌ను విడుదల చేశారు. సినిమా విభిన్నమైన టోన్‌తో పాటు హీరో విచిత్రమైన ఆలోచనా విధానాన్ని ఈ పోస్టర్ ప్రజెంట్ చేస్తోంది. రాగ్ మయూర్ సంప్రదాయ దుస్తుల్లో చేతిలో రైఫిల్ పట్టుకుని కనిపిస్తున్నారు. ఆయన పక్కనే ఉన్న బ్లాక్‌బోర్డుపై 'డౌట్స్ అండర్ ఇన్వెస్టిగేషన్' అనే టైటిల్‌తో జీవితం, విధి, కర్మ, దేవుడి ఎ÷-లానింగ్స్ కు సంబంధించిన ఆసక్తికరమైన ప్రశ్నలను పొందుపరిచారు. 'ఒన్ బోయ్. బిలియన్ థాట్స్, జీరో చిల్' అనే ట్యాగ్‌లైన్ ఆయన పాత్రలోని ఆలోచనా విధానాన్ని మరింత ఆసక్తికరంగా తెలియజేస్తోంది.

# నా శరీరం, నా ఇష్టం.. కానీ హద్దులు ఉండాలి..



ప్రముఖ బాలీవుడ్ నటి కృతి సనన్ నటించిన ఒక జ్యువెల్లరీ బ్రాండ్ యాడ్ వివాదంపై గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా తల్లి మధు చోప్రా స్పందించారు. ముంబైలో జరిగిన 'ఉమెన్ బిల్డింగ్ సినిమా టెదర్' కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. మహిళల దుస్తుల ఎంపిక మరియు సాంస్కృతిక విలువల గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. నా శరీరం, నా ఇష్టం అనే భావన సరైనదే అయినప్పటికీ, దానికి కొనింలో అందరికీ ఆమోదయోగ్యం కాని విషయాలలో కాస్త జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు.ఇదే సమయంలో తన కూతురు ప్రియాంక చోప్రా గురించి ప్రస్తావిస్తూ.. తన పిల్లలు కూడా పనుల కోసం, ఇష్టాన్ని బట్టి పాశ్చాత్య దుస్తులు ధరిస్తుంటారని తెలిపారు. అయితే దుస్తుల ఎంపిక అనేది ఆ సందర్భానికి తగినట్లుగా, చూడటానికి అందంగా ఉండాలని, అలా లేకపోతే విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.ఇటీవల ప్రముఖ ఆభరణాల బ్రాండ్ '+×వా' కోసం కృతి సనన్ చేసిన రక్షాబంధన్ ప్రకటన తీవ్ర వివాదానికి దారితీసింది. ఈ యాడ్‌లో ఆమె ఇండో-వెస్ట్రన్ శైలిలో ఉన్న డ్రెస్ ధరించి సోదరుడికి, పెంపుడు కుక్కకు రాఖీ కట్టడం చూపించారు. సాంప్రదాయ పండుగకు ఈ దుస్తులు ఏంటని సోషల్ మీడియాలో నెటిజన్లు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇక ఈ యాడ్‌పై వ్యతిరేకత పెరగడంతో సదరు బ్రాండ్ ఆ ప్రకటనను వెనక్కి తీసుకుని క్షమాపణలు కూడా చెప్పింది.మరోవైపు ఈ విమర్శలపై నటి కృతి సనన్ స్పందిస్తూ తన దుస్తులను సమర్థించుకున్నారు. పండుగలకు, సంప్రదాయాలకు బట్టలతో సంబంధం లేదని, అది మనసులోని భావోద్వేగాలకు సంబంధించినదని పేర్కొన్నారు. మహిళలు ఏం ధరించాలో ఇతరులు చెప్పకూడదని, సంస్కృతి అనేది బట్టల మెడలో కాదు హృదయంలో ఉంటుందని ఆమె ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తెలిపారు. ప్రస్తుతం ఈ వివాదం మహిళల స్వేచ్ఛ, సాంస్కృతిక సంప్రదాయాల మధ్య చర్చకు దారితీసింది.

# రేస్-4 ప్రాజెక్టుకు అమీర్ గ్రీన్ సిగ్నల్



బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ చాలా రోజుల తర్వాత కొత్త ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ప్రముఖ యాక్షన్ ఫ్రాంచైజీ 'రేస్' నాలుగో భాగంలో ఆయన నటించనున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. 'రేస్ 4' స్క్రిప్ట్ ఆమిర్ ఖాన్‌కు బాగా నచ్చడంతో ఆయన ఈ ప్రాజెక్ట్‌ను చేయడానికి నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ఈ చిత్రానికి దర్శకత్వం వహించే బాధ్యతలను ప్రముఖ దర్శకుడు విజయ్ కృష్ణ ఆచార్యకు అప్పగించినట్లు సమాచారం. గత' సినిమా భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో ఈ ప్రాజెక్ట్‌ను విజయ్‌కి ఇవ్వబోతున్నట్లు సమాచారం. కాగా.. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# టాక్సిక్‌లో మహిళలను తప్పుగా చిత్రీకరణ

తమిళనాడు మాజీ బిజెపి నేత అన్నామలై ఆగ్రహం

రాకింగ్ స్టార్ యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్'. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమాపై తమిళనాడుకు చెందిన మాజీ బీజేపీ నేత కే. అన్నామలై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో మహిళలను తప్పుగా చిత్రీకరించారని, ఇది యువతపై చెడు ప్రభావం చూపుతుందని ఆయన విమర్శించారు. కోయంబత్తూరులో జరిగిన ఓ బహిరంగ సభలో అన్నామలై మాట్లాడుతూ సినిమాల ప్రభావం సమాజంపై ఏ విధంగా ఉంటుందో ప్రస్తావించారు. 'నిన్న ఓ సినిమా గురించి విన్నాను. అది మొదటి రోజే రూ. 104 కోట్లు వసూలు చేసింది. మనం ఎప్పుడూ మంచి విషయాలు మాట్లాడాలని చూస్తాం, కానీ ఏకంగా సినిమా పేరునే 'టాక్సిక్' అని పెట్టుకున్నారు. ఈ చిత్రం మహిళలను తప్పుగా చూపిస్తూనే భారీగా డబ్బు సంపాదిస్తోంది' అని ఆయన మండిపడ్డారు.ఇలాంటి చిత్రాలను విద్యార్థులు, యువత చూస్తే దేశం ఏ దిశగా పయనిస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు నగరాల్లో మహిళల భద్రత గురించి చర్చిస్తున్నామని, మరోవైపు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (అఃఈఅ) ఇలాంటి చిత్రాలకు ఎలా అనుమతి ఇస్తోందని ఆయన ప్రశ్నించారు. సినిమాలలో మహిళలను గౌరవించే విధానం ఉండాలని, సర్టిఫికేషన్ విషయంలో సెన్సార్ బోర్డ్ మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాలో నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, హ్యూమా ఖురేషి తదితరులు కీలక పాత్రలు పోషించారు. బుధవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధించినప్పటికీ, దీనిలోని అభ్యంతరకర సన్నివేశాలు, హింస మరియు మహిళల చిత్రణపై ప్రస్తుతం సర్వత్ర చర్చ జరుగుతోంది.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma